నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
సోమవారం ఫిబ్రవరి 19, 2024 www.navatelangana.com

నేడు బల్దియాలో ప్రజావాణి రద్దు



జీడబ్ల్యూఎంసీ ఇంచార్జి కమిషనర్ రాధిక గుప్తా

నవతెలంగాణ-వరంగల్

జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాల యంలో నిర్వహించే నేటి ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు బల్దియా ఇన్‌చార్జి కమిషనర్ రాధిక గుప్తా ప్రకటనలో తెలిపారు. మేడారం మహా జాతర, అమ్మవారిపేట జాతర విధుల్లో అధి కారులు, సిబ్బంది నిమగ్నమై ఉన్నందున రద్దు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ విష యాన్ని నగర ప్రజలు గమనించి ఫిర్యాదులు ఇచ్చేందుకు జీడబ్ల్యూఎంసీ కార్యాలయానికి రాకూడదని సూచించారు.

ఎస్సారెస్పీ కెనాల్‌లో పడి చిన్నారి మృతి

నవతెలంగాణ - పర్వతగిరి

ప్రమాదవశాత్తు ఎస్సారెస్పీ కెనాల్ పడి ఏడేళ్ల చిన్నారి మృతిచెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం. సిద్దిపేట జిల్లా లింగారెడ్డిపల్లికి చెందిన సమాని స్వప్న, రవి కుటుంబ సభ్యులు గ్రామ గ్రామాన తిరిగి సర్కస్ చేస్తూ జీవనం గడుపుతున్నారు. వీరు వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం దౌలత్ నగర్ శివారు ఇస్లావత్ తండాకు సర్కస్ చేయడానికి వచ్చారు. ఆదివారం మధ్యాహ్నం సమయంలో వీరి కూతురు సంధ్య (7) కనపడక పోయేసరికి చుట్టు పక్కల వెతికినా ఆచూకి



సంధ్య(ఫైల్ ఫొటో)

దొరకలేదు. దీంతో స్థానిక పోలీసు స్టేషన్‌లో సమాచారం



మృతిచెందిన చిన్నారి సంధ్య

ఇవ్వడంతో పోలీసులు చిన్నారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. కాగా మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం మూలస్తంభం తండా శివారు కెనాల్ లో సంధ్య మృతదేహం లభ్యమైంది. వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించి మృతదేహాన్ని బయటకు తీశారు. అల్లారు ముద్దుగా చూసుకునే చిన్నారి మృతి చెందడంతో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. కాగా చిన్నారి సంధ్యను గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు టూవీలర్ పై తీసుకెళ్లినట్లు తండావాసులు చెపుతున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు. కిడ్నాప్ లేదా ప్రమాదంతో జరిగిందా అనేది వివరాలు తెలియాల్సి ఉంది.



విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకోవాలి

నవతెలంగాణ - పర్వతగిరి

విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణ అలవర్చుకోవాలని ప్రముఖ సంగీత విద్వాంసులు పాండురంగ శర్మ తెలిపారు. పర్వతగిరి మండల కేంద్రంలో శ్రీ రామకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాల సంస్కార్ ప్రోగ్రాం ఆదివారం నిర్వహించారు. పాండురంగ శర్మతోపాటు బాల సంస్కార్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ జంగప్రసాద్ మాట్లాడుతూ ఆరు వారాలపాటు పర్వతగిరి మండల కేంద్రంలోని శ్రీ రామకష్ణ సేవా సమితి స్థల ప్రాంగణంలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తామని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హైదరాబాద్ టాటా కన్సల్టెన్సీ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి పవన్, రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు చింతపట్ల సురేందర్ రావు, వడ్లకొండ దయాకర్, కందగట్ల రమేష్ అశ్వివివేక్ రణధీర్, లయన్స్ క్లబ్ ఆఫ్ పర్వతగిరి అధ్యక్షులు చిదురాల వేణుగోపాల్, వాలంటీర్లు చంద్రశేఖర్,కిషోర్ పాల్గొన్నారు.



ఉన్నత లక్ష్యాలే భవిష్యత్ మార్గ దర్శకాలు

నవతెలంగాణ-పర్వతగిరి

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పర్చుకుని చదివితే భవిష్యత్ లో మార్గ దర్శకాలుగా ఉపయోగపడతాయని ఆర్‌డీఎఫ్ కళాశాల ప్రిన్సిపాల్ జనార్ధన్ తెలిపారు. ఆదివారం కళాశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ప్రిన్సిపాల్ జనార్ధన్ మాట్లాడుతూ రెండవ సంవత్సరం విద్యార్థులు మొదటి సంవత్సరం విద్యార్థులకు ఆదర్శంగా ఉండాలని అన్నారు. ఉన్నత చదువులు చదివి కళాశాలకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాజు, ఏఓ ఏకాంబరం, సత్యనారాయణ, శ్రీలత, శ్రీనివాస్, రమేష్, అనిల్ నాగరాజు, శ్రీరామమూర్తి,కమలేష్, రేణు మండల్, చందూలాల్,మౌనిక, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



స్పెల్ విజార్డ్ కాంపిటీషన్‌లో జిల్లా స్థాయికి 'శృతి'ఎంపిక

నవతెలంగాణ - పర్వతగిరి

ఎల్టా ఆధ్వర్యంలో నిర్వహించిన స్పెల్ విజార్డ్ కాంపిటీషన్‌లో జడ్‌పి హెచ్‌ఎస్ గోపనపల్లి పాఠశాల నుండి గుజ్జ శృతి 9వ తరగతి విద్యార్థిని, మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయికి ఎంపికైంది. జిల్లాస్థాయిలో జరిగిన పోటీలో అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించిన శశిని,గైడ్ టీచర్ వాసవిని ప్రధానోపాధ్యాయులు జె లింగమూర్తి, ఉపాధ్యాయులు అభినందించారు.

నూతన సీఐని కలిసిన వైస్ ఎంపీపీ

నవతెలంగాణ-గీసుగొండ



నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన జి బాబులాల్‌ను వైస్ ఎంపీపీ రడం శ్రావ్య-భరత్ ఆదివారం మర్యాదపూర్వంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు కంబాల కోటి, కాగిత బిక్షపతి, వీరరావు, రాంపురం సర్పంచ్ గాజర్ల గోపి,ఉపసర్పంచ్ కుమార్ స్వామి, పేర్ల శ్రావణ్, గాడుదుల బాలరాజు చాపర్తి రంజిత్, విటల్,మాదాసి క్రాంతి, ఎడ్ల చింటు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ - పర్వతగిరి

మండల కేంద్రంలో అనారోగ్యంతో మహంకాళి ఎల్లమ్మ ఆదివారం మృతిచెందింది. మృతురాలి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస నాయక్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి టౌన్ అధ్యక్షులు కూసం రామచందర్, బీసీ సెల్ మండల నాయకులు కంటెం సుధాకర్, కొండయ్య,ఎస్సీ సెల్ మండల నాయకులు బొట్ల వెంకటేశ్వర్లు, ముదిరాజ్ సంఘం నాయకులు, బూత్ కన్వీనర్ రావుల రాజు, సోమారం గ్రామ పార్టీ అధ్యక్షులు పంతులు నాయక్, ముదిరాజ్ సంఘం నాయకులు నీరటి వెంకన్న, మాజీ వార్డ్ మెంబర్ కొండ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-గీసుకొండ

మండలంలోని నిరుపేద కుటుంబాలు అయిన రాంపురం, మనుగొండ గ్రామానికి చెందిన నాగపురి శ్రీనివాస్, చాపర్తి కుమార్ స్వామి ఇరువురికి ఆదివారం దాత పెగళ్లపాటి లక్ష్మి నారాయణ రూ.5000 చొప్పున మొత్తం రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కర్ణకంటి రామ్మూర్తి, బిట్ల శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అందరికి ఆదర్శంగా నిలుస్తున్న 'రంజిత్'


నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపిక



నవతెలంగాణ-నెక్కొండ

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం సూరిపల్లి గ్రామానికి చెందిన రంజిత్ ఏకంగా నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికై అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. సూరిపల్లి గ్రామానికి చెందిన వేణుగోపాల్-అరుణ దంపతుల పెద్ద కుమారుడు రంజిత్ ఇంజినీరింగ్ పూర్తి చేసి ప్రభుత్వ ఉద్యోగం కోసం కష్టపడి చదివాడు. ఏడు నెలల క్రితం రైల్వేశాఖలో టెక్నీషియన్ ఉద్యోగం, అనంతరం ఎక్సైజ్ పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగం సాధించారు. ఇటీవల ప్రకటించిన గ్రూప్-4 ఫలితాల్లో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగానికి ఎంపికయ్యారు. తాజాగా శనివారం ప్రకటించిన టౌన్ ప్లానింగ్ అధికారి పరీక్ష ఫలితాల్లో ఉద్యోగం పొందారు. రంజిత్ ప్రస్తుతం ఎక్సైజ్ పోలీసు కానిస్టేబుల్ శిక్షణలో ఉన్నారు. టౌన్ ప్లానింగ్ అధికారి ఉద్యోగంలో చేరనున్నట్లు తెలిపారు. నాలుగు ఉద్యోగాలు సాధించిన రంజిత్‌ను గ్రామస్థులతో పాటు పలువురు అభినందించారు.

వేతనాలు రాక సిబ్బంది విలవిల..?



నవతెలంగాణ-మరిపెడ

మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులకు గత మూడు నెలలుగా వేతనాలు రాక విలవిలలాడుతున్నట్లు పలువురు ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం నిధుల కొరత విధించడంతో వీరి జీ తాలు ఆలస్యం అవుతున్నట్లు సిబ్బంది తెలిపారు. మహబూబాబాద్ జిల్లా లో సిబ్బందిని పరిశీలిస్తే ఏపీవోలు 8 మంది, ఈసీలు 8 మంది, టెక్నికల్ అసిస్టెంట్లు 74 మంది, ఫీల్డ్ అసిస్టెంట్లు 235 మంది ఉన్నారు. గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం 60 శాతం వాటా, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం వాటా కలిపి గ్రామ పంచాయతీలకు నిధులు జమచేయనున్నారు. ఎంజిఎన్‌ఆర్‌ఈజీఎస్ ప్రభుత్వ పథకాలు అన్నిటిని ఉపాధి హామీ నిధుల ను వాడుకుంటుందని ఆరోపణలు ఉన్నాయి.ఈజీస్ సిబ్బందికి కేవలం 6 శాతం మాత్రమే నిధులు కేటాయించారు. ఆయా గ్రామ పంచాయతీల ద్వారా తీర్మానం చేసి సిబ్బందికి జీతాలు ఇచ్చేవారు. అయితే ఇటీవల కా లంలో సర్పంచులు పదవీ విరమణ పొందిన విషయం తెలిసిందే. స్పెష ల్ అధికారుల పాలన రావడంతో వారుతీర్మానాలు ఇవ్వక పోవడంతో కొం త ఆలస్యం అవుతున్నట్లు సిబ్బంది బహాటంగానే చర్చించుకుంటున్నారు. వారికి నెల నెల జీతాలు ఇవ్వకపోవడంతో మా కుటుంబాలు,ఆరోగ్య పరి స్థితి, ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు సిబ్బందిఆవేదనవ్యక్తం చేస్తు న్నారు. ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాగం స్పందించి వారి వేతనాల ను సకాలంలో చెల్లించాలని పలువురు ఉద్యోగులు కోరుతున్నారు.

రెగ్యులర్‌గా వేతనాలు చెల్లించాలి : కే.వెంకటమల్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు యూనియన్ మండలాధ్యక్షులు



మండలంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు రెగ్యులర్‌గా వేతనాలు చెల్లించాలని మరిపెడ మండల ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ అధ్యక్షులు కే.వెంకటమల్లు ప్రభుత్వాన్ని కో రారు. మరిపెడ మండలంలో సు మారు 18 మంది, జిల్లాలో 235 మంది అసిస్టెంట్లు పనిచేస్తున్నారని తెలిపారు. తండాలు గ్రామపంచాయ తీలుగా మారడంతో ఒక్కొక్క ఫీల్డ్ అసి స్టెంట్‌కు రెండు లేక మూడు అదనంగా గ్రామపంచాయతీలు బాధ్యతలు ఇచ్చారని, పని భారం పెరిగిందని అయినా పని చేస్తున్నామన్నారు. చాలీ చాలనీ వేతనాలతో కుటుంబాలను పోషించు కోలేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. ఇచ్చే జీతాలు కూడా రెగ్యులర్‌గా రావడం లేద ని ఆవేదన వ్యక్తం చేశారు. నూతన ప్రభుత్వమైన ఎంఎన్‌అర్ ఈజీఎస్ స్టాఫ్, ఫీల్డ్ అసిస్టెంట్ బాధలను అర్థం చేసుకుని వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు

పనికి తగ్గ వేతనం చెల్లించాలి : దుండి వీరన్న, సీఐటీయూ మండల కన్వీనర్



యూపీఏ గవర్నమెంట్‌లో ఏ ర్పాటు చేసిన మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో టెక్ని కల్ సిబ్బంది, ఫీల్డ్ అసి స్టెంట్లను నియమించిందన్నారు. ఈ పథ కం ప్రారంభంలో అటు కూలీల కు, సిబ్బందికి ఎలాంటి లోటు లే కుండా నిధులు వచ్చినప్పటికీ, బిజె పి ప్రభుత్వం రాగానే ఉపాధి హామీ నిధుల కోత విధించిందన్నారు. దీంతో సిబ్బందికి జీతాలు సకాలంలో ఇ వ్వకుండా ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేయడం సరైనది కాదన్నారు. పనికి తగ్గ వేతనం చెల్లించాలని సుప్రీంకోర్టు ఈ మధ్యకాలంలో ఆదేశించిన కేంద్ర ప్రభుత్వం పెడచెవున పెడుతుందన్నారు. ఉపాధి నిధులను ఇతర సంక్షే మానికి దారి మళ్లిస్తూ చివరికి సిబ్బంది జీతాలు కూడా సకాలంలో చెల్లిం చలేక పోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

జిల్లాలో ఏపీవోలు, టెక్నికల్ సిబ్బంది, ఈసీలు,ఆపరేటర్లు కొరత ఉం దన్నారు. వారిని నియమించకుండా జిల్లాలో వేలాదిగా ఉపాధి కూలీల మాస్టర్లను డేటా ఎంటర్ చేయడం ఆపరేటర్లకు కష్టతరంగా మారిందన్నా రు. కొత్త కొత్త యాప్‌లతో ఫీల్డ్ అసిస్టెంట్లకు సిబ్బందికి తలనొప్పిగా ఉం దన్నారు. అయినా ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు పనిచేస్తున్నారాని ఆ యన పేర్కొన్నారు. నెల మొత్తం పనిచేసిన జీతం సరైన టైంకు రాకపోతే వాళ్ల బాధలు వర్ణాతీతం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రతీనెల వేతనా లు చెల్లించి టెక్నికల్ సిబ్బందిని, ఆపరేటర్లను, ఫీల్డ్ అసిస్టెంట్‌లను ఆదు కోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల సీఐటీయూ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

ఎమ్మెల్యే దొంతి ఆశీర్వచనాలు

నవతెలంగాణ -నెక్కొండ

మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొండపల్లి సురేందర్ కుమార్తె వైష్ణవి- కార్తీక్ వివాహం ఆదివారం జరిగింది. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు లావుడ్య తిరుమల్ నాయక్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి శివకుమార్, జిల్లా ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, కుసుమ చెన్నకేశవులు, కొల్లి సుబ్బారెడ్డి, కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రావుల మైపాల్ రెడ్డి,యాసం హరికష్ణ, సత్యం, బండారి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రేవూరి ఆశీర్వచనాలు

నవతెలంగాణ - గీసుగొండ

మండలంలోని సూర్య తండాకు చెందిన వాంకుడోత్ మని - గోపాల్ కుమారుడి వివాహం ఆదివారం జరిగింది. జిల్లా కాంగ్రెస్ నాయకులు అల్లం బాలకిషోర్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు మర్రెడ్డి,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తుమ్మనపల్లి శ్రీనివాస్ జిల్లా నాయకులు చాడకొమరారెడ్డి,సాయిలి ప్రభాకర్ కాంగ్రెస్ ముఖ్య నాయకులు కొమ్ము శ్రీకాంత్ కూసం రమేష్, ఆకుల రుద్ర ప్రసాద్, మాదాసి రాంబాబు,కందికొండ రాజకుమార్, ఎంపీటీసీ దౌడ్ భరత్ జావిద్,రమేష్ నాయక్,ఎండీ జావిద్, ప్రవీణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర కుల గణన ఆమోదం హర్షనీయం

తెలంగాణ బీసీ రాష్ట రైతు నాయకులు కిషన్ రావు

నవతెలంగాణ - నడికూడ

అసెంబ్లీలో సమగ్ర కుల గణన చేపట్టాలని ప్రవేశపెట్టిన తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదం పొందడం హర్షిణీయమని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర రైతు నాయకులు వరికెల కిషన్ రావు ప్రకటనలో పేర్కొన్నారు. దేశానికి స్వతంత్రం వచ్చి 76 సంవత్సరాలైనా బీసీల సమగ్ర కులగననలేక అన్ని రంగాల్లో ముఖ్యంగా రిజర్వేషన్ల పరంగా వివక్షతకు గురయ్యారని అన్నారు. వెంటనే కులగనన చేపట్టి దానికి చట్టబద్ధత కల్పించాలని లోకల్ బాడీస్ లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం కళ్ళు తెరిచి కుల గణన చేపట్టి చట్టసభలలో రిజర్వేషన్ కల్పించాలని కోరారు. ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టి ఆమోదింపజేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

మేడారం సందర్శకుల వనం...







మేడారం జాతరకు ఆదివారం సందర్శకులు పోటెత్తారు. మేడారంలో ఎటు చూసినా జనం వగేను తలపిస్తున్నారు. క్యూ లైన్లలో నిలుచుని అమ్మవారి నామస్మరణ చేస్తున్నారు. ఎత్తు బంగారం(బెల్లం) సమర్పించుకున్నారు.

వార్షిక పరీక్షలకు సిద్ధం కావాలి

తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ పోగు అశోక్

నవతెలంగాణ - శాయంపేట

పదవ తరగతి వార్షిక పరీక్షలకు విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో సిద్ధం కావాలని తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ పోగు అశోక్ అన్నారు. మండల కేంద్రంలోని తెలంగాణ ప్రభుత్వ బాలుర గురుకుల పాఠశాలలో ఆదివారం ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ నిర్మల అధ్యక్షతన విద్యార్థులకు ప్రేరణ సదస్సు నిర్వహించారు. అశోక్ పాల్గొని విద్యార్థులకు వివిధ అంశాలపై పలు సూచనలు చేశారు. ఆత్మవిశ్వాసంతోనే విజయాలు వరిస్తాయన్నారు. విద్యార్థులు ఇష్టపడి చదవాలని అన్నారు. అనంతరం ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ నిర్మల మాట్లాడుతూ విద్యార్థులకు ప్రేరణ, అవగాహన సదస్సులు అవసరమని అన్నారు. అనంతరం



సైకాలజిస్ట్ పోగు అశోక్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రవణ్, స్వప్న, ధన్‌పాల్, సురేష్, నిర్మల పాల్గొన్నారు.



ఆరు గ్యారంటీలు అమలు చేస్తాం..

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

నవతెలంగాణ-కాజీపేట

ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం కాజీపేట బాపూజీ నగర్‌లో కాజీపేట ప్రైవేట్ ఎలక్ట్రీషన్ అసోసియేషన్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం సంఘం గౌరవాధ్యక్షులు సిరిల్ లారెన్స్ ఆధ్వర్యంలో, అధ్యక్షులు పోగుల జాక్సన్ అధ్యక్షతన నిర్వహించారు. నాయిని రాజేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రజలు అవినీతి ప్రభుత్వాన్ని గద్దెదించి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని అన్నారు. తమ ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గారంటీ పథకలను చిత్తశుద్ధితో అమలు చేస్తుందన్నారు. కాజీపేటలో అన్ని యూనియన్లకు కలిపి కార్మిక భవన్ కట్టిస్తానని, నిర్మాణానికి పది లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో 63,62డివిజన్ల కార్పొరేటర్స్ విజయశ్రీ రజాలి, జక్కుల రవీందర్ యాదవ్, మాజీ కార్పొరేటర్ రావుల సదానందం, నాయకులు మహ్మద్ అంకుష్, డివిజన్ అధ్యక్షులు అఫ్జ్, కాజీపేట అరుంధతి మాదిగ కుల సంక్షేమ సంఘం అధ్యక్షులు సిలువేరు విజయభాస్కర్, కాజీపేట్ టెంట్ హౌస్ అసోసియేషన్ కార్యదర్శి సర్వర్, కోశాధికారి సుధాకర్,రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కందుల సంగమయ్య ట్రై సిటీ ఆటో యూనియన్ అధ్యక్షులు బిక్షపతి, పెయింటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గబ్బెట ఎల్లేష్,పోగుల శ్రీనివాస్, మాతంగి స్వామి తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవులపై దాడులకు నిరసనగా ర్యాలీ

నవతెలంగాణ-కమలాపూర్

క్రైస్తవులపై దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆదవారం మండల పాస్టర్స్ ఆధ్వర్యంలో సబ్ స్టేషన్ నుండి బస్టాండ్ వరకు శాంతియుతంగా ర్యాలీ నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా శంకరంపేట మండలం జన్వాడా గ్రామంలో క్రైస్తవులపై, మందిరంపై జరిగిన దాడులను ఖండిస్తున్నామని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి దుండగులపై చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలని కోరారు.

అగ్రంపహాడ్ మినీ మేడారం జాతర పాలకవర్గం ప్రమాణ స్వీకారం

నవతెలంగాణ-ఆత్మకూర్

హనుమకొండి జిల్లా ఆత్మకూర్ మండలంలోని అగ్రంపహాడ్ మినీ మేడారం సమ్మక్క -సారలమ్మజాతర పాలకవర్గం ప్రమాణ స్వీకారం ఆదివారం జాతర ప్రాంగణంలో జరిగింది. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సమక్షంలో ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ సంజీవరెడ్డి ట్రస్టు బోర్డు సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ట్రస్ట్ బోర్డ్ చైర్మన్‌గా శీలం రమేష్‌యాదవ్(వాగ్రంపహాడ్), ట్రస్ట్ బోర్డ్ సభ్యులుగా మాదాసి రాజు(అగ్రంపహాడ్), పింగళి రాజిరెడ్డి (చౌళ్లపల్లి), దండు కళింగ రాజు(లింగమడుగుపల్లి), నేరెళ్ల రాజు (నాగయ్యపల్లి), చిలువేరు వినోదా (అక్కంపేట), భూపతి రమేష్(ఉరుగొండ) ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ రమేష్ మాట్లాడుతూ.. జాతర అభివద్ధికి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కషి చేశారని కతజ్ఞతలు తెలిపారు. జాతర విజయవంతానికి

చైర్మన్‌గా శీలం రమేష్‌యాదవ్







అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో కృషి చేస్తానన్నారు. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మార్గ సుమలత రజనీకర్‌గౌడ్, జెడ్పీటీసీ కక్కెర్ల రాధిక రాజుగౌడ్, మాజీ ఎంపీపీ బీరం సునందా సుధాకర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్, పీఏసీఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్‌గౌడ్, ఆత్మకూరు మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, చౌళ్లపల్లి మాజీ సర్పంచ్ కంచ రవికుమార్, మాజీ ఎంపీపీ గోపి మల్లికార్జున్, వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు ,జైపాల్ రెడ్డి, మాదాసి ఏలియా బోరింగ్ స్వామి ఎండోమెంట్ అధికారి జి శేషగిరి, అసిస్టెంట్ శ్రీనివాస్, సీఐలు ఆర్ సంతోష్, రవిరాజు ఎస్సై ప్రసాద్, సర్పంచులు ఎంపీటీసీలు మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అగ్రంపహాడ్ జాతర పనులను ఎమ్మెల్యే పరిశీలన

నవతెలంగాణ - ఆత్మకూరు

హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం అగ్రంపహాడ్ సమ్మక్క-సారలమ్మ జాతర అభివద్ధి పనులను ఆదివారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. సందర్శకులకు ఇబ్బంది కలగకుండా ఓ రైతు సొంత ఖర్చులతో బావి ఓడలు పోయడాన్ని పరిశీలించి అభినందించారు. అనంతరం జాతరలో నీటి సదుపాయం కోసం అగ్రంపహాడ్ ,అక్కంపేట గ్రామాల్లో ఆరు కొత్త బోర్లను ప్రారంభించారు. జాతర సమీపంలో నిర్మాణంలో ఉన్న మరుదొడ్లను, రోడ్లను ఆయా పనులను పరిశీలించారు. అనంతరం సమ్మక్క-సారలమ్మ గద్దెను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.





అనంతరం అభివద్ధి పనులను పర్యవేక్షించి అధికారులను యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు గన్నోజు శ్రీనివాస్‌చారి, ఎంపీపీ మార్క సుమలత రజనీకర్, జెడ్పీటీసీ కక్కెర్ల రాధికరాజు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్, పీఏసీఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్‌గౌడ్, జాతర చైర్మన్ శీలం రమేష్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, బోరిగం స్వామి, జయపాల్ రెడ్డి, మాదాసి ఏలియా, ఎండోమెంట్ అధికారి జి శేషగిరి, సర్పంచులు, తదితర నాయకులు పాల్గొన్నారు.

21-24 వరకు జోగంపల్లి మినీ జాతర

ముమ్మర ఏర్పాట్లు, రూ.3,80,000తో శానిటేషన్ తాగునీటి పనులు

నవతెలంగాణ - శాయంపేట

మండలంలోని పెద్దకొడపాక రెవెన్యూ శివారు జోగంపల్లి గ్రామంలో ఈనెల 21 నుండి జరగనున్న మినీ సమ్మక్క సారలమ్మ జాతర సందర్శనకు వచ్చే భక్తుల సౌకర్యార్థం అధికారులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే గ్రిల్స్, గద్దెలకు కలరింగ్ వేయించగా, 3,80,000 తో పారిశుద్ధ పనులు, తాగునీటి సౌకర్యం పనులను చేపడుతున్నారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పనులు వేగవంతంగా చేపట్టాలని అధికారులు పర్యవేక్షిస్తున్నారు.1991 నుండి జాతర ప్రారంభం కాగా ప్రతి రెండేళ్లకు ఒకసారి అభివద్ధి పనులు చేస్తూ జాతరను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ జాతర ఈనెల 21 నుండి 24 వరకు నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ చైర్మన్ అబ్బు ప్రకాష్ రెడ్డి తెలిపారు. ఈనెల 21న సారలమ్మను గద్దెనిమిదికి తీసుకొని వచ్చుట, 22న సమ్మక్కను గద్దెమీదకి తీసుకొని



రావడం, 23న తల్లుల దర్శనం, 24న తిరిగి సమ్మక్క సారలమ్మలు వన ప్రవేశం చేయడంతో జాతర ముగియనున్నట్లు తెలిపారు. కాగా మైలారం, జోగంపల్లి, పెద్దకోడెపాక గ్రామాల పెద్దలు కలిసి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి జాతర అభివద్ధి కోసం గ్రిల్స్, సిసి రోడ్డు నిర్మాణాలకు నిధులు మంజూరు చేయడంతో జాతరకు ప్రత్యేక గుర్తింపు ఏర్పడింది. జాతర సమయంలో వైద్య శిబిరం ఏర్పాటు, రెవెన్యూ, పోలీస్ అధికారుల పర్యవేక్షణలో జాతరను నిర్వహిస్తున్నారు. జాతరకు శాయంపేట, పరకాల, గోరుకొత్తపల్లి మండలాలలోని ప్రజలు సమ్మక్క సారలమ్మల దర్శనం చేసుకుని నిలువెత్తు ఎత్తుబెల్లం సమర్పించి మొక్కలు చెల్లించుకుంటారు. లిమేడారం పూజార్లచే పూజలులి జోగంపల్లి మినీ సమ్మక్క సారలమ్మ జాతరను మేడారం గిరిజన పూజారులను తీసుకొని వచ్చి వారితోనే పూజలు చేయించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. మైలారం నుండి లంకను తీసుకొని రాగా, బుస్స మల్లయ్య ఇంటి నుండి బోనం, కొండ వీరస్వామి ఇంటి నుండి వీరబోనం, అమ్మ ధర్మయ్య ఇంటి నుండి సారలమ్మను, చెక్క మల్లయ్య ఇంటి నుండి సమ్మక్కను గద్దెలపైకి తీసుకొని వచ్చి జాతరను కన్నుల పండుగగా నిర్వహిస్తున్నారు. ఇటీవల మూడు గ్రామాల పెద్దలు జాతర ఉత్సవ కమిటీని ఎన్నుకొని జాతర ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మంజూరు చేసిన నిధులతో త్రాగునీరు, శానిటేషన్ పనులు చేయిస్తున్నారు. విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు.

IN THE COURT OF THE HON'BLE PRL.JUNIOR CIVIL CIVIL JUDGE :: AT:HANUMAKONDA, WARANGAL
I.A.No. 379 of 2022 AND I.A.No. 380 of 2022 IN O.S.No. 288 of 2005

Between:-
Shanigarapu Sudhakar .....Petitioner/Plaintifff
A N D
Ade Kumara Swamy & others ....Respondents/Defendants

To
1. Katherashala Venkateshwarlu S/o Narsiah, Aged about 63 years, occ : Business, 2. Smt. Katharashala Kalavathi W/o Venkateshwarlu, Aged about 55 years, Occc : Housewife, Both are R/o H.No.1-7-1080/1, Advocates Colony, Hanamkonda, Warangal District, Telanana State, 3. R.Tirupathi Reddy @ Tirupathaiah, Aged about 38 years, Occ : M.D. of M/s.Akshara Chit Fund, AP Pvt.Ltd., Hanumakonda, R/o Flat No.107, Royal Enclave, Naim Nagar, Hanumakonda, Warangal District

Please take notice that the above named petitioner/plaintiff filed the above I.A.No. 379 of 2022 to condone the delay in filing restoration petition and I.A. No. 380 of 2022 to restore the O.S. No. 288 of 2005 to its original file by setting aside the dismissal order dt.27-03-2015, and the said 2 I.A.s were posted to 01-03-2024 for your appearance and counter, if any, as such if any person/s is/are having any objection/s, they may appear before this Court on 01-03-2024 at 10-30 A.M. either in person or through an Advocate, duly instructed by you, failing which the matter will be decided by setting you ex-parte.

// By order of the Court //
M/s. K. PRABHAKAR
A. TRIVENI
Advocates
H.No.11-14-312, Siri Nagar
L.B.Nagar, Hyderabad.



టీటీడీ కళ్యాణ మండపంలో చెస్ పోటీలు

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

హనుమకొండ నగరంలోని టీటీడీ కళ్యాణ మండపంలో ఆదివారం ఉమ్మడి వరంగల్ జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చెస్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కన్నా మాట్లాడారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రతినెల చెస్ పోటీలో నిర్వహిస్తామని తెలిపారు. పోటీలలో అండర్-7,-9, -11,-13,-15లో కలిపి మొత్తం 80 మంది చిన్నారులు పాల్గొన్నారని తెలిపారు. ప్రతి కేటగిరిలో మొదటి, రెండవ, మూడవ బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. చెస్ పోటీలలో పాల్గొనడం వల్ల చిన్నారుల మేదో శక్తి పెంపొంది చదువులో ప్రతిభ కనబరుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ శ్రీనివాస్, డి ప్రేమ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక సమావేశం

హాజరైన మంత్రి సీతక్క

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షల వేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా సమావేశం ఆదివారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ఆడిటోరియంలో జరిగింది. ఉద్యమకారులు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ పాలనలో సబ్బండ వర్గాలకు బహుజనులకు తెలంగాణ ఉద్యమకారులకు అందరికీ అన్యాయం జరిగిందని అన్నారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉద్యమకారులపై కేసులన్నీ ఎత్తివేయాలని, ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. గుర్తింపు కార్డులు ఇవ్వాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, ఉద్యమకారులను గుర్తించడానికి కమిటీ వేయాలని కోరారు. ముఖ్య అతిథిగా హాజరైన పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారులు అంతరాలు లేని సమాజం కోసం పాటు తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్ర క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. ప్రత్యేక రాష్ట్రం సాధించినప్పటికీ గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో నియంతృత్వంతో వారి కల నెరవేరలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని



గెలిపించి కాంగ్రెస్ గెలుపులో భాగస్వాములు అయినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అమరవీరుల స్మతి వనంలో రెస్టారెంట్లు పెట్టడం అనేది అమరుల త్యాగానికి తెలంగాణ సమాజానికి అవమానం అన్నారు. ఉద్యమకారుల ఆశలు ఆకాంక్షలన సీఎం దష్టికి తీసుకెళ్తానన్నారు. ఉద్యమకారుల గుర్తింపు విషయంలో కమిటీ వేసి వివరాలు సేకరించే విషయాన్ని సీఎం దష్టికి తీసుకెళ్తానన్నారు. తెలంగాణ ఉద్యమకారులు ఆషాయాల అనుగుణంగా పరిపాలన ఉంటుందన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు గౌరవం ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇచ్చి, వారిపై ఉన్న కేసులు ఎత్తివేసే విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ వెంకటనారాయణ, అంజన్ రావు, తదితరులు పాల్గొన్నారు.



నిజజీవితంలో జరిగిన సంఘటనలే 'తునక యథార్థ కథలు'

జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్

నవతెలంగాణ - హన్మకొండ

కొందరి జీవితంలో జరిగిన సంఘటనల ఆధారంగా రాసిన కథలే తునక యదార్థ కథల పుస్తకం అని హనుమకొండ జెడ్పీ చైర్మెన్ డాక్టర్ సుధీర్‌కుమార్ అన్నారు. తెలంగాణ రచయితల సంఘం ఎంవీఆర్ పబ్లికేషన్స్ ఆధ్వర్యంలో ఆదివారం సీనియర్ జర్నలిస్ట్ నాగబెల్లి జితేందర్ సామ్రాట్ రచించిన తునక పుస్తకాన్ని ఆవిష్కరించారు. ప్రముఖ కవి పొట్లపల్లి శ్రీనివాసరావు అధ్యక్షత వహించిన సమావేశంలో వీఆర్ విద్యార్థి పుస్తకాన్ని ఆవిష్కరించారు. సాహితీ ప్రపూర్ణ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ బన్న అయిలయ్య దంపతులకు పుస్తకాన్ని అంకితనిచ్చారు. ఈ సందర్భంగా సుధీర్ కుమార్ మాట్లాడుతూ. యదార్థ సంఘటనలను మరిన్ని తీసుకురావాల్సిన అవసరంవుందని అన్నారు. సుబెదారి పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న ప్రకాష్ రెడ్డి కోమాలో ప్రకాష్ రెడ్డి కథ అందరినీ కదిలించింది అన్నారు. తునక పుస్తంలోని పదహారు కథలను ప్రముఖరచయిత్రి డాక్టర్ యాకమ్మ సమీక్షించారు. ప్రముఖ వాగ్గేయకారుడు వల్లంపట్ల నాగేశ్వర్ రావు, బిల్లమహెందర్, గడ్డం కేశవమూర్తి కవులు రచయితలు ఎంవి ఆర్ పబ్లికేషన్స్ జర్నలిస్టు ఎలంకంటి నరేష్ నాగబెల్లి అరణ్యతేజన్ అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

కాజిపేట ఏసీపీ తిరుమల్‌కు సత్కారం

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

కాజిపేట నూతనయ ఏసీపీగా భాధ్యతలు చేపట్టిన తిరుమల్‌ను ఆదివారం రెడ్డి సంఘం నాయకులు ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. వారివెంట హసన్‌పర్తి మండల రెడ్డి సంఘం అధ్యక్షులు వీసం సురేందర్ రెడ్డి, జిల్లా రెడ్డి సంఘం కార్యదర్శి పాడి మల్లా రెడ్డి, గరిగే అనిల్, తంగళ్ల పల్లి సమ్మయ్య, మార్క రాజ భద్రయ్య, అరుణ్ తదితరులు ఉన్నారు.

'సిరిసిల్ల రాజయ్య'కు కృతజ్ఞతలు

కిసాన్ సెల్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు పింగిలి వెంకట్‌రామ్ నరసింహారెడ్డి

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్యను స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్‌గా ప్రభుత్వం నియమించిన విషయం తెలిసిందే. ఆదివారం హైదరాబాద్‌లోని ఆయన స్వగృహంలో కిసాన్ సెల్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు పింగిలి వెంకట్‌రామ్ నరసింహారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రతిపాదించిన ఆరు గ్యారెంటీల పథకాలను అమలు చేసి సంక్షేమ ప్రగతి సాధించాలని ఆకాంక్షించారు.

'సిరిసిల్ల రాజ్య'కు శుభాకాంక్షలు

నవతెలంగాణ-సుబేదారి

తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్‌గా నియమితులైన మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్యను హైదరాబాద్‌లో ఆదివారం జీడబ్ల్యూఎంసీ 49డివిజన్ కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

మంత్రి శ్రీధర్ బాబుకు సత్కారం

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

హనుమకొండ జిల్లా 55వ డివిజన్ భీమారానికి ఆదివారం వచ్చిన ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును డివిజన్ అధ్యక్షులు సంఘాల ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మార్క రాజు, సంఘాల చిట్టిబాబు,గడ్డం శివరాం, ఆకుల కుమార్, మీసాల విజయ్, కాంగ్రెస్ మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారినికి సన్మానం

నవతెలంగాణ-ఎల్కతుర్తి

వాక్ ఇండియా ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్‌లో ఎల్కతుర్తి మండల కేంద్రానికి చెందిన క్రీడాకారిని ఎండీ అఫ్రిన్ రజత పథకం, కాంస్య పతకం సాధించింది. ఆదివారం ఆమెను ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కడారి రాజు ఘనంగా సన్మానించారు. ఢిల్లీలో జరిగిన కిక్ బాక్సింగ్ పోటీల్లో బహుమతులు పొందడంతో పాటు బ్యాంకాక్‌లో జరిగే పోటీలకు అర్హత సాధించిదని కోచ్ సిరిగిరి సాంబశివ తెలిపారు.

అసమానతల నిర్మూలనకు డాక్టర్ జయగోపాల్ ఎనలేని కృషి

సంస్మరణ సభలో సంఘాల నాయకులు

నవతెలంగాణ-నయీమ్‌నగర్

దేశంలో వర్ణ వ్యవస్థ వల్ల ఏర్పడిన సకల అసమానతలను రూపుమాపడం కోసం భారత నాస్తిక సమాజం వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ జయగోపాల్ నిర్విరామ కషి చేశాడని పలువురు వక్తలు అన్నారు. ఆదివారం హన్మకొండ జిల్లా కేంద్రం భీమారం పెరియార్ భవన్ భారత నాస్తిక సమాజం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరిగిన డాక్టర్ జయగోపాల్ సంస్మరణ సభలో విముక్త చిరుతల కక్షి రాష్ట్ర



అధ్యక్షులు డాక్టర్ జిలకర శ్రీనివాస్, ఆల్ ఇండియా ఒబిసి చైర్మన్ సాయిని నరేందర్, మానవ హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి హరికష్ణ, సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ సమన్వయకర్త చార్వాక, హేతువాద సంఘం నాయకులు రమాదేవి, వేదాంత, భారత నాస్తిక సమాజం రాష్ట్ర కన్వీనర్ ఉప్పులేటి నరేష్, మూఢ నమ్మకాల నిర్మూలన సంఘం అధ్యక్షుడు బైరి నరేష్ తదితర నాయకులు మాట్లారు. సమాజహితం కోసం చేసిన త్యాగపూరిత పోరాటాన్ని కొనసాగించినప్పుడే ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్లు అవుతుందని అన్నారు. కుల వివక్ష, వర్ణ వివక్ష, లింగ వివక్షతతో పాటు మూఢనమ్మకాల నిర్మూలన, మానవ హక్కుల పరిరక్షణ కోసం కృషి చేసిన జయగోపాల్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఢిల్లీలో జరుగుతున్న రైతాంగ పోరాటానికి మద్దతు తెలిపారు. కామారెడ్డిలో మహిళపై జరిగిన దాడిపై, వరంగల్ జిల్లాలో మంత్రాల నెపంతో తల్లి కొడుకులను హత్యను, దన్వాడ చర్చి పై ఆర్ ఎస్ ఎస్ చేసిన మూఖ దాడిని ఖండిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో భారత నాస్తిక సమాజం జాతీయ నాయకులు శ్యామల, రశీదు, జ్యోతికుమార్, రాష్ట్ర నాయకులు గుమ్మడి రాజుల సాంబయ్య, గుత్తికొండ చక్రాధర్, పెండ్యాల సుమన్, జాబాలి, యాదగిరి, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాజయ్యకు శుభాకాంక్షలు తెలిపిన ఝాన్సీ రెడ్డి



నవతెలంగాణ-పాలకుర్తి

రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్‌గా నియమితులైన వరంగల్ మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్‌గా వరంగల్ జిల్లాకు ప్రాధాన్యతనిస్తూ రాజయ్యను నియమించడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రాజయ్య మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత ఉంటుందని దానికి మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య నిదర్శనమని అన్నారు.

జాతీయ స్థాయి కరాటే పోటీల్లో ప్రతిభకనబర్చిన విద్యార్థులు



నవతెలంగాణ-జనగామ

జాతీయ స్థాయి కరాటే పోటీల్లో జనగామకు చెందిన విక్టరీ షోటోకాన్ కరాటే అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు.ఆదివారం రుద్రమదేవి షోటోకాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాద్ కోట్లవిజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలోనాల్గవజాతీయ స్థాయి కరాటే పోటీలు నిర్వహించారు. ఈ కరాటే పోటీల్లో జనగామకు చెందిన విక్టరీ షోటోకాన్ కరాటే అకాడమీ విద్యార్థులు వివిధ విభాగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పలు పథకాలు కైవసం చేసుకున్నారు. 37 మంది గోల్డ్ మెడల్ సాధించగా 6 రజత,3 కాంస్య పథకాలు సాధించారు. పథకాలు సాధించిన విద్యార్థులను ఆర్గనైజర్ రవి, లక్ష్మీ సామ్రాజ్యం, విక్టరీ షోటోకాన్ కరాటే ఇండియా చీఫ్ రంగు మల్లికార్జున్ గౌడ్, సీనియర్ కరాటే మాస్టర్స్ బాబురావు,శివకోటి, కరాటే కోచ్ ఓరుగంటి సంతోష్ కుమార్, యస్ఒ రాణి, పిఇటి మాధవి తదితరులు అభినందించారు.



పగిడిద్దరాజు మొక్కలు తీర్చుకున్న మంత్రి సీతక్క

నవతెలంగాణ-గంగారం

మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పూనుగొండ్లలో కొలవుదీరిన పగిడిద్దరాజు ఆలయాన్ని మంత్రి సీతక్క సందర్శించారు. అక్కడి ఆలయ అభివృద్ధి పనులపై స్థానిక అధికారులతో సమీక్ష నిర్వహించి స్థానిక ప్రజలను ఆలయంలో తలెత్తే సమస్యలపై అడిగి తెలుసుకోగా ముఖ్యంగా మంచినీటి ఎద్దడి ఉందని తెలిపారు. వెంటనే ఆర్డబ్ల్యూఎస్ ఏఈ పై ఆగ్రహం వ్యక్తం చేసి వెంటనే తగు చర్యలు తీసుకోనీ మంచినీటి కొరత లేకుండా చేయాలని ఆదేశించారు. తిరుగువారం జాతర వరకు ఆలయంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ లాంఛనాలతో పగిడిద్దరాజుని ఈసారి జాతరకు తీసుకెళ్లడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఆలయంలో పూజలు నిర్వహించి ఆలయంలోని పూజారులకు పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ పిఓ అంకిత్, ఎంపీడీవో అప్పారావు, ఎమ్మార్వో రామ్, వివిధ శాఖల అధికారులు, గంగారం మండల ఎంపీపీ స్వర్ణపాక సరోజన జగ్గారావు, జెడ్పీటీసీ ఈసం రమసురేష్, వైస్ ఎంపీపీ ముడిగే వీరభద్ర పోతయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శి కొమురయ్య, సీనియర్ నాయకులు శంబయ్యా, యూత్ నాయకులు విజయ్, ప్రవీణ్, శ్రీధర్, అశోక్ పాల్గొన్నారు.



ఉపాధి హామీ పనులకు బడ్జెట్ పెంచాలి

- వ్యాకాసా జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న

నవతెలంగాణ-మరిపెడ

మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం కేవలం 60 కోట్లు మాత్రమే కేటాయించిందని జనాభా దమాషా ప్రకారంగా బడ్జెట్ పెంచాలని, అదే విధంగా కూలీ ఉపాధి రక్షణకై వ్యవసాయ కార్మిక సంఘంలో చేరి ఉద్యమించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న పిలుపు నిచ్చారు. ఆదివారం మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో ఇంటింటి ప్రచారం చేస్తూ ప్రజాసంఘాల సభ్యత్వాన్ని చేర్పించారు. అనంతరం రాజన్న మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలన్నీటిని ప్రైవేటుపరం చేసి దేశాన్ని దివాలా తీయించారన్నారు. ఎన్నో పోరాటాల ఫలితంగా పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపడుతున్నారని, గతపది సంవత్సరాలుగా మోడీ పేదలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజల్ని మోసగించారని, ఇప్పటికైనా అమలు చేయకుంటే ఉద్యమాలుఉధృతం చేస్తామనివారన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గుండగాని మధుసూదన్, రైతు సంఘం మండల కార్యదర్శి కందాల రమేష్,నాయకులు మారవీన్ లింగయ్య,బయ్య సురేష్, రేఖ, బుజ్జమ్మ, ధనమ్మ, వెంకటమ్మ, బయ్య పున్నమ్మ పాల్గొన్నారు.



కోర్టు కానిస్టేబుల్ సేవలు అభినందనీయం

- హైకోర్టు న్యాయమూర్తి నామవరపు రాజేశ్వరరావు

నవతెలంగాణ-మరిపెడ

ఎన్నో ఏళ్ల నుండి పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కారానికి కృషి చేస్తున్న మరిపెడ పోలీస్ స్టేషన్ కోర్టు కానిస్టేబుల్ చిన్నాల రామనారాయణను హైకోర్టు న్యాయమూర్తి నామవరపు రాజేశ్వరరావు అభినందించారు. ఫిర్యాదు దారులు ముద్దాయిని ఇరువురిని రాజీకి ఒప్పించి లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారం కావడానికి కృషి చేయడం పట్ల లోక్ అదాలత్ కేసులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మరిపెడ కోర్ట్ కానిస్టేబుల్ చిన్నాల రామనారాయణకు మహబూబాబాద్ జిల్లా కోర్టులో ప్రశంస పత్రాన్ని హైకోర్టు న్యాయమూర్తి నామవరపు రాజేశ్వరరావు చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తి నామవరపు రాజేశ్వరరావు మాట్లాడుతూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ఇలా ప్రశంస పత్రాలు అందజేయడం వలన మరింత ఉత్సాహంగా విధులు నిర్వహిస్తారన్నారు. ప్రజలు క్షణిక ఆవేశంలో చిన్నచిన్న కేసులు పెట్టుకున్న వారు శత్రువులుగా మిగిలిపోకుండా రాజీ మార్గమే ఉత్తమమని కేసులను రాజీ చేసుకోవాలని సూచించారు. అనంతరం చిన్నాల రామనారాయణ మాట్లాడుతూ ఎవరి విధులు వారు సక్రమంగా నిర్వహిస్తే అవార్డులు వాటంతట అవే వస్తాయని, హైకోర్టు న్యాయమూర్తి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకోవడం ఎంతో గర్వంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు.

ఎస్‌బీఐ ఏటీఎంలో చోరీ



నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలోని రామాలయం సమీపంలో మహబూబాబాద్ ఇల్లందు ప్రధాన రహదారిపై గల ఎస్‌బీఐ ఏటీఎంలో ఆదివారం తెల్లవారు జామున దొంగలు పడి నగదు చోరీ చేశారు. శనివారం సాయంత్రం ఎస్‌బీఐ ఏటీఎం సర్వీస్ వారు ఏటీఎంలో నగదు జమ చేశారు. డబ్బులు పెట్టడం గమనించిన వారు రెక్కీ నిర్వహించి దొంగతనం చేసినట్లు తెలుస్తోంది. ఏటీఎంలోకి చొరబడిన దొంగలు మెషిన్ ధ్వంసం చేసి సుమారు 15 లక్షల నగదు తీసుకెళ్లినట్లు విశ్వసనీయమైన సమాచారం. ఒక ప్రైవేటు ఇంట్లో ఏటీఎం నిర్వహించడం దానిలో సీసీ కెమెరా లేకపోవడం గమనార్హం. ఈ సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని స్థానికులు తమ ఇంట్లో ఏర్పాటు చేసుకున్న సీసీటీవీ ఫుటేజ్‌లను పరిశీలించారు. ఈ ఘటనపై బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్‌ను వివరణ కోరగా బయ్యారం ఏటీఎం సర్వీస్‌కు సంబంధించిన విషయాలను ఖమ్మం నుండి చూస్తారని వారికి ఏమి సంబంధం లేదని తెలిపారు. ఈవిషయం తెలిసిన వెంటనే సంబంధిత బ్యాంకు అధికారులకు తెలియజేయడం జరిగిందని తెలిపారు. స్థానిక ఎస్ఐ ఉపేందర్‌ను వివరణ కోరగా ఏటీఎంలో దొంగలు పడ్డ మాట వాస్తవమని, ఈ ఘటనపై విచారణ చేపడుతున్నామని పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని తెలిపారు.

పలు సీసీ రోడ్లకు ఎమ్మెల్యే శంకుస్థాపన







నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మండలం పర్వతగిరి సోమ్లా తండాలో నూతన సీసీ రోడ్లకు ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీసీ రోడ్ల అభివృద్ధి నాజన్మస్థలం అయిన సోమ్లా తండా నుండి ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని, ప్రభుత్వం ఏర్పడిన కొద్ది నెలల వ్యవధిలోనే గ్రామాలను అభివృద్ధి కోసంకాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చినటువంటి ఆరు హామీలను దశల వారీగా నిర్వహిస్తామని వారికి సూచించారు. అలాగే రానున్న రోజుల్లో కొత్తగా ఇల్లు కట్టుకునే వారికి ఐదు లక్షల సహాయం అందిస్తామని సూచించారు.

ఇనుగుర్తి : మండల కేంద్రంలోని కోమటిపల్లి గ్రామంలో నూతన సీసీ రోడ్ల నిర్మాణ అభివృద్ధి పనులను మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ ప్రారంభించారు. అనంతరం ఇటీవల మరణించిన మేకల వెంకన్న యాదవ్ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.

కేసముద్రం రూరల్ : కేసముద్రం మండల కేంద్రంలోని కల్వల, అమీనాపురం గ్రామాలలో సిమెంట్ రోడ్లను మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ కాల్వలు గ్రామ పంచాయతీకి జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో 20లక్షల రూపాయలు మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు, మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి, కల్వల మాజీ సర్పంచ్ గంట సంజీవ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు, నాయకులు కొంతం శ్రీను, గండి శ్రీనివాస్, కొమ్మాల జయిందర్ రెడ్డి, గంట రామ్మోహన్ రెడ్డి, ఆకుల సుధాకర్, పొడేటి దినేష్, పెరటి వెంకట్రాం నర్సయ్య, పెదగాని శ్రీను, పెదగాని రవి, ఓరుగంటి శ్రీను, జల్లే లచ్చయ్య, బొడ్డు బిక్షం, ఆలకుంట్ల బిక్షం తదితరులు పాల్గొన్నారు.

లారీ ఢీ - ప్రాణాపాయ స్థితిలో వాచ్‌మెన్



ముందే హెచ్చరించిన 'నవతెలంగాణ' దినపత్రిక

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

అత్యంత వేగంగా సూర్యాపేట నుండి జనగామ వైపు వస్తున్న లారీ ఢీకొనడంతో ఆదివారం మధ్యాహ్నం ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడి ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. జనగామ కలెక్టరేట్‌కు కూత వేటు దూరంలో ఉన్న నెల్లుట్ల ఫ్లై ఓవర్ బ్రిడ్జి దిగి కుడి వైపు తిరుగుతున్న సమయంలో గణేష్ టౌన్ షిప్ కాలనీ వద్ద వాచ్ మెన్‌గా పని చేస్తున్న సుధాకర్ తీవ్రంగా గాయపడ్డారు. జనగామ పట్టణంలోని ధర్మకంచ ప్రాంతంలో నివాసం ఉంటున్న సుధాకర్ కొంత కాలంగా గణేష్ టౌన్షిప్‌లో వాచ్మెన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఉదయంవిధులకు వచ్చే ఆయన సాయంత్రం తిరిగి ఇంటికి వెళుతుంటాడు. ఈరోజు కూడా విధుల నిర్వహణ కోసం వస్తున్న సమయంలో బ్రిడ్జి దిగగానే కుడివైపు తిరుగుతున్న సమయంలో సూర్యాపేట నుండి జనగామ వైపు వేగంగా వచ్చిన లారీ ఢీ కొనడంతో కింద పడిపోయాడు. అక్కడ ఉన్నవారు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు.

స్పందించని అధికారులు

ఆ రోడ్డు అత్యంత ప్రమాదకరమని, అక్కడ ఏ లాంటి రోడ్డు భద్రతా చర్యలు, హెచ్చరిక బోర్డులు లేవని, అధికారులు చొరవ తీసుకొని ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలంటూ **'నవతెలంగాణ'** దినపత్రిక ఇప్పటికే పలుమార్లు ప్రత్యేక కథనాలను ప్రచురించింది. అయినా అధికారుల నుండి ఏలాంటి స్పందన కనిపించలేదు. కాలనీకి తిరిగే సమయంలో ఏలాంటి డివైడర్లు లేవు. ఆ దారి వెంట నిత్యం జిల్లా స్థాయి అధికారులు అందరూ ప్రయాణిస్తుంటారు. జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ప్రత్యేక చొరవ తీసుకొని, సంబంధిత అధికారులతో చర్చించి, ప్రమాద నివారణ కోసం చర్యలు తీసుకోవాలని గణేష్ టౌన్షిప్ కాలనీ వాసులతో పాటు ఆదారి వెంట ప్రయాణించి ప్రయాణికులు కోరుతున్నారు.

ఆర్టీసీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

- మేడారం జాతర క్యాంపు ప్రారంభం
- డీఎస్పీ సురేష్, డిఎమ్ విశ్వనాథ్





నవతెలంగాణ-తొర్రూరు

మేడారం జాతరకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ తగిన ఏర్పాట్లు చేసిందని మేడారం వెళ్లే భక్తులు సద్వినియోగం చేసుకోవాలని డీఎస్పీ వి.సురేష్, డీఎం విశ్వనాథ్ అన్నారు. ఆదివారం స్థానిక బస్టాండ్‌లో మేడారం జాతర ప్రత్యేక క్యాంపును వారు ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ మేడారం జాతరకు వెళ్లే భక్తులు ఆర్టీసీలోనే సురక్షిత ప్రయాణం చేయాలని కోరారు. ఈ నెల 18 నుండి 25 వరకు మేడారం జాతర నిర్వహించబడుతుందని, ఈ జాతరకువెళ్లే భక్తుల సౌకర్యార్థం తొర్రూర్ కేంద్రంగా 186 బస్సులను ఏర్పాటు చేశామన్నారు. గత సంవత్సరం 17,000 మంది భక్తులు ప్రయాణం చేయగా 47 లక్షల రూపాయల ఆదాయం వచ్చిందన్నారు. ఈ సంవత్సరం 50 వేల మంది భక్తులు ప్రయాణిస్తారన్న అంచనా వేస్తున్నామని అన్నారు. రద్దీకి అనుగుణంగా బస్సులను ఏర్పాటు చేస్తామన్నారు. పెద్దలకు 350 రూపాయలు, హాఫ్ టికెట్ 200 రూపాయలుగా నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇంచార్జ్ రజితరెడ్డి, కంట్రోలర్‌లు మల్లికార్జున్, ఆర్ఎస్ కుమార్, శ్రీనివాసులు, సిస్టం ఇన్చార్జి రవీందర్, సిబ్బంది పాల్గొన్నారు.

స్టేషన్‌ఘనపూర్ : మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు ఆదివారం నుండి స్టేషన్‌ఘనపూర్‌లో ప్రత్యేక బస్సులు నడపడం జరుగుతుందని ఆర్టీసీ జనగామ డిపో మేనేజర్ జ్యోత్స్న తెలిపారు. బస్టాండ్ ఆవరణలో బస్‌షెల్టర్ నుండి ప్రత్యేక బస్సు సౌకర్యాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చలువ పందిళ్ళు, త్రాగునీటి వసతి, మరుగు దొడ్ల సౌకర్యం కల్పించినట్లు డీఎం వివరించారు. ఈ కార్యక్రమంలో కంట్రోలర్ ఎం. రఘువీర్, సురేందర్, టిబిఎస్ రెడ్డి, సింగపురం సందీప్, శ్రీనివాస్, అశోక్, ప్రియాంక, సునీత, తదితరులు పాల్గొన్నారు.

ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-బయ్యారం

ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయడానికి కావలసిన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నబయ్యారంలో ప్రభుత్వ రంగ ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, మహబూబాబాద్ ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థిగా టికెట్ ఆశిస్తూ దరఖాస్తు చేసుకున్న డాక్టర్ లక్ష్మీ నారాయణ నాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని పెద్దగుట్టపై వున్న ఇనుప ఖనిజాన్ని ఆయన సందర్శించి బయ్యారంలో ప్రభుత్వ రంగ ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని, తద్వారా వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. విభజన హామీలో పొందుపరిచిన విధంగా బయ్యారంలో ప్రభుత్వ రంగ ఉక్కు పరిశ్రమను కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ, మాజీ ఎంపీపీ గుగులోత్ కిషన్ నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కంబాల ముసలయ్య, జిల్లా కార్యదర్శి ములుకూరి వీరారెడ్డి, పట్టణకాంగ్రెస్ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్‌రెడ్డి, ఎల్‌హెచ్‌పిఎస్ ఏక్ మాత్రో, రాష్ట్ర నాయకులు మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా గంగం ట్రస్ట్

నవతెలంగాణ-నర్మెట్ట

మండలంలోని నర్మెట్టటౌన్‌లో అనారోగ్యంతో గడ్డం లచ్చమ్మ, ఇరుగు నర్సవ్వ, పులి ఎంకమ్మ మృతి చెందగా ఆదివారం వారి కుటుంబసభ్యులను పరామర్శించి వారి కుటుంబాలకు 50 కేజీల బియ్యం జిల్లా కార్యదర్శి గంగం నర్సింహరెడ్డి అందజేశారు. ఈకార్యక్రమంలో ఓబీసీ సేల్ మండలాధ్యక్షుడు బండి అశోక్, మహిళా మండలాధ్యక్షురాలు దేవులపల్లి భాగ్యమ్మ, గ్రామ టౌన్ అధ్యక్షుడు ప్రజ్ఞాపూర్ శ్రీధర్, ఉపాధ్యక్షుడు మడిపెద్ది స్వామి, గొపగొని నరేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పల్లె ప్రభుదాస్, గడ్డం మహేష్, భాస్కర్, మహిళా గ్రామాధ్యక్షురాలు పులి రేణుక, కొన్నేఅంజనేయులు, దన్నరపు వీరారెడ్డి, వలబోజు శ్రీనివాస్, పులి కనకయ్య, చేవుల రాజు, తిగుల్ల భూపతి, శివరాత్రి మహేష్, చందర్, కొన్నే తిరుపతి, గోల్కొండ రవి, అనంద్ దాస్, నాగరాజు, సంగి, మల్లేష్, మడిపెద్ది శ్రీనివాస్, గాలి రామక్రిష్ణ,ఎర్రబోయిన మహేందర్,బందారం కుమార్, హైమద్ పాల్గొన్నారు.





కాళేశ్వరం అవినీతి దోషులను వదలొద్దు

- సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి

నవతెలంగాణ-తొర్రూరు

కాళేశ్వరం సాగునీటి ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవినీతి అక్రమాలను బయటికి తీసి, దోషులను కఠినంగా శిక్షించాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో మార్చి 3, 4, 5 తేదీలలో ఖమ్మంలో జరుగు మూడు విప్లవ పార్టీల ఐక్యత మహాసభల పోస్టర్స్‌ను విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మిగులు బడ్జెట్ను గోదావరి పాలు చేసి అవినీతి, అక్రమాలకు నిలయంగా మారిన కాళేశ్వరం భారీ ప్రాజెక్టులో జరిగిన లక్ష కోట్ల కుంభకోణాన్ని వెలికి తీసి దోషులను కఠినంగా శిక్షించాలని, మింగిన అవినీతి సొమ్మును కక్కించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చి నీటిలో కొట్టుకుపోయే ప్రాజెక్టును నిర్మించి బంగారు తెలంగాణ అంటూ తెలంగాణ ప్రజల సెంటిమెంటును వాడుకున్న గత ప్రభుత్వం ఆర్థిక దోపిడిని ప్రజల ముందు బోనులో నిలబెట్టాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కాళేశ్వరం తదితర ప్రాజెక్టుల్లో జరుగుతున్న అవినీతి అక్రమాలను చూసిచూడనట్టు వదిలేయటంపై కూడా అనేక అనుమానాలు ప్రజలకు కలుగుతున్నాయన్నారు. 2024లో 370 సీట్లను గెలుస్తామంటూ ప్రధాని మోడీ మైనారిటీ, ముస్లింలను రెచ్చగొడుతూ హిందువుల సెంటిమెంటును వాడుకుంటున్నారని విమర్శించారు. ఢిల్లీలో రైతాంగం గిట్టుబాటు ధరల చట్టం కోసం ఆందోళనకు చేస్తుంటే అమానుషంగా ప్రవర్తించటం హిట్లర్, ఫాసిస్టు పోకడలు కనిపిస్తున్నాయన్నారు. భారత రాజ్యాంగం ఇచ్చిన రాజకీయ, సామాజిక హక్కులను, రిజర్వేషన్లను రద్దు చేస్తున్న కుట్రలను పీడిత ప్రజలంతా ఐక్యమై ఎదుర్కోవాలని ఆయన పిలుపు నిచ్చారు. అందుకు ప్రజలను చైతన్యవంతం చేసే కృషిలో భాగంగా మార్చి3న ఖమ్మం జిల్లా కేంద్రంలో 50వేల మంది ప్రజలతో జరుగు భారీ బహిరంగ సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని రవి పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాప్రంథా) తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, డివిజన్ నాయకులు బండపల్లి వెంకటేశ్వర్లు, ఇరుగు అనిల్, శ్రీరామ్ పుల్లయ్య, దామెర వెంకన్న, మధు, వెంకన్న శ్రీను తదితరులు పాల్గొన్నారు.



బొడ్రాయి ప్రతిష్ట ఇష్టారాజ్యంగా చేశారు..!

- ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ విమర్శ

నవతెలంగాణ-మహబూబాబాద్

గత ప్రభుత్వాల హయాంలో మానుకోటలో చేపట్టిన బొడ్రాయి ప్రతిష్ట ఇష్టారాజ్యంగా చేశారని ప్రోటోకాల్ పాటించలేదని అందరినీ అవమానాలకు గురి చేశారని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ విమర్శించారు. ఆదివారం పట్టణ కేంద్రంలో వేణుగోపాలస్వామి ఆవరణలో ప్రతిష్ఠించినటువంటి బొడ్రాయి ప్రథమ వార్షికోత్సవ కమిటీ యొక్క ఆహ్వానం మేరకు దర్శించుకొని మాట్లాడారు. గత పాలకులు ఎవరిని పిలవకుండా అవమానాల గురిచేసి, ఎలాంటి ప్రోటోకాల్ ప్రకటించకుండా ఏ పార్టీలను ఆహ్వానించకుండా వారికి నచ్చినట్టుగా చేసిన వైఖరిని వారు తీవ్రంగా ఖండించారు. అన్ని పార్టీలను కలుపుకుంటూ బీఆర్ఎస్ పాలనలో కాంగ్రెస్ తరపున భూక్యా ఉమా మురళి నాయక్ ఐదు సంవత్సరాలు మున్సిపల్ ఛైర్మన్‌గా అన్ని పార్టీలను కలుపుకుంటూ ఎలాంటి మచ్చ లేకుండా పరిపాలన చేశారన్నారు. ఉమా మురళి నాయక్ చేసినటువంటి సేవలను గుర్తు చేశారు. అలాగే ఇప్పుడు జరగబోయే వార్షికోత్సవ వేడుకను అన్ని పార్టీలను కలుపుకొని అన్ని మతాలకు అతీతంగా అందరినీ సంప్రదించి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, పరకాల శ్రీనివాస్ రెడ్డి, చుక్కల ఉదయ్ చందర్, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.



మంచినీటి సమస్యను పరిష్కరించాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి ఏం కనకారెడ్డి

నవతెలంగాణ-జనగామ

జనగామ మండలం ఎర్రగుంట తండా గ్రామపంచాయతీ వాసులకు మంచి నీటి సమస్యలు పరిష్కరించి ప్రజల్ని ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఏం. కనకారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం ఎర్రగుంట తండాను సందర్శించి పరిశీలించి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగితెలుసుకున్నారు.ఈ సందర్భంగా కనకారెడ్డి మాట్లాడుతూ ఎర్రకుంట తండాలో ప్రజలు గత నెల రోజుల నుంచి మంచినీరు లేక ప్రజలు ఇబ్బందిపడుతున్నారన్నారు. చిన్న గ్రామపంచాయతీ కావడంతో సరిపడా నిధులు లేవు అన్నారు. భూగర్భ జలాలు తగ్గడంతో మంచినీరు అందించే బోరుబావి ఎండి పోయిందన్నారు. మిషన్ భగీరథ నీళ్లు సరిగా రాక ప్రజలు ఇబ్బంది పడుతుందన్నారని తెలిపారు. ఎండాకాలం ప్రారంభం కాకముందే మంచినీటి సమస్య రావడంవలన ప్రజలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారని, దేవాదుల ద్వారా చెరువు కుంటలు నింపి భూగర్భ జలాలు పెరిగే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పుత్కనూరి ఉపేందర్ తండా ప్రజలు పాల్గొన్నారు.



మాజీ సర్పంచ్ ఈరమ్మకు ఆత్మీయ వీడ్కోలు

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని కళ్లెం గ్రామ పంచాయతీ పాలక వర్గం 5 సంవత్సరాల పదవీ కాలాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం ఆత్మీయ సన్మాన వీడ్కోలు సమావేశం గ్రామ యువకులు, ప్రజలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తిప్పారపు ఈరమ్మ, ఉప సర్పంచ్ శివరాత్రి మల్లేశంని,వార్డ్‌మెంబెర్స్, కోఆప్షన్ సభ్యులను గ్రామస్తులు శాలువాతో ఘనంగా సత్కారించి ఒక జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ తాటిపాముల లావణ్య రమేష్, మబ్బు సత్యనారాయణ, ఏలే శ్రీను మాట్లాడుతూ గ్రామంలో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులు కలిసి గ్రామంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసారని వారి సేవలను గుర్తు చేసుకున్నారు. ఎన్నో సార్లు హెల్త్ క్యాంపు నిర్వహించి ఫ్రీగా మందులు పంపిణీ చేయడం, సర్పంచ్‌గా తనకు వస్తున్న గౌరవ వేతనాన్ని కూడా గ్రామ ప్రజలకు ఉపయోగ పడేవిధంగా వివిధ పనులకు ఉపయోగించాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మబ్బు మల్లేశం, ఏలే శ్రీనివాస్, తాటిపాముల రమేష్, రాజు, తిప్పారపు శ్రీను, చంద్రయ్య, నర్సయ్య ప్రసాద్, శాడ రాజు, మార్పు నరేందర్ రెడ్డి, మబ్బు వెంకటేష్ పాల్గొన్నారు.

ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ రాజయ్యను కలిసిన బాబు



నవతెలంగాణ-లింగాలఘనపురం

తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ సిరిసిల్ల రాజయ్యను మండలంలోని కుందారం గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకులు బిట్లబాబు ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు.

వేతన వ్యత్యాసాన్ని తగ్గించాలి

- ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు సుధాకరాచారి

నవతెలంగాణ-తొర్రూరు



ఎస్‌జిటి, స్కూల్ అసిస్టెంట్ల మధ్య వేతన వ్యత్యాసాన్ని తగ్గించాలని ఎస్టీయూ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కొరవి సుధాకరాచారి డిమాండ్ చేశారు. ఆదివారం తొర్రూరు పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎస్టీయూ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న డిఏలు చెల్లించాలని, సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేజీవీబీ, ఎస్ఎస్ఏలో పనిచేసే ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించి మినిమం టైం స్కేలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో వెంటనే స్కావెంజర్లను నియమించాలని కోరారు. వేసవి సెలవుల్లో ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు చేపట్టాలన్నారు.

ఆదాయ పన్ను పరిమితి రూ.10 లక్షలకు పెంచాలి అన్నారు.ఎఫ్ఎల్ఎన్ ఉన్నతి కార్యక్రమాలను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ఎస్టీయూ అలుపెరుగని పోరాటం చేస్తుందన్నారు. ఈ సమావేశంలో ఎస్టీయూ ప్రధాన కార్యదర్శి జి.యాకుబ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు చంద్రప్రకాష్, గుంటుక యాకయ్య, శ్రీనివాస్, రమేష్, హరికృష్ణ చారి, ముఖ్య సలహాదారుడు విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్వయం పరిపాలనా దినోత్సవం



నవతెలంగాణ-గణపురం

మండలంలోని మైలారం ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలనా దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యహరించి సందడి చేశారు. వివిధ సబ్జెక్టుల టీచర్లు, వ్యాయామ ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టి ఆట పాటలతో సందడి చేశారు. పాఠశాలలో ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థిని విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు ఎండీ అఫ్రోజ్ అహ్మద్, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, జ్యోత్స్న, ఉదయశ్రీ, రజిత, సాంబయ్య, మహేందర్, సరిత, శ్రీమాత తదితరులు అభినందించారు.

108లో ప్రసవం గర్భిణి ప్రసవం



నవతెలంగాణ-మహదేవపూర్

108 అంబులెన్స్ వాహ నంలో శనివారం గర్భిణీ ప్రస ౕవించి మగ బిడ్డకు జన్మ నిచ్చింది. మహా రాష్ట్ర సిరివంచ తాలూకా నదికుడి గ్రామానికి చెందిన మహిళ పురిటి నొప్పు లతో బాధ పడుతుండగా 108 వాహనానికి సమాచారం అందించారు. దీంతో గర్భిణిని 108 వాహన సిబ్బంది ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో ప్రసవించినట్టు 108 సిబ్బంది వరన్దయ్య, పైలట్ చంద్రయ్య తెలిపారు. అనంతరం తల్లీ బిడ్డను భూపాలపల్లిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడి వైద్యులు తల్లి బిడ్డను పరిశీలించి తల్లి బిడ్డ ఆరోగ్యంగా క్షేమంగా ఉన్నారని తెలిపారు.

మేడారం బస్సులను సద్వినియోగం చేసుకోవాలి

పరకాల డిపో మేనేజర్ రవిచందర్

నవతెలంగాణ-చిట్యాల

మేడారం వేళ్లే సందర్శకుల సౌకర్యార్థం చిట్యాల మండల కేంద్రం నుంచి ఈ నెల 20న మేడారం జాతరకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయనున్నట్లు పరకాల డిపో మేనేజర్ రవి చందర్ తెలిపారు. మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయం ముందు మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు వెళ్లే వారు ఆర్టీసీ బస్సు సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మేడారం వెళ్లడం కోసం చుట్టుపక్కల గ్రామాల ప్రజలు చిట్యాల మొగుళ్లపల్లి టేకుమట్ల మండలాలకు చెందిన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తిరుగు ప్రయాణంలో మేడారం వద్ద చిట్యాలకు వెళ్లడం కోసం పాయింట్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మహిళలకు ఉచిత సౌకర్యం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు నందకుమార్, నరసింహ రాములు రవీందర్ రాజేందర్ యాదగిరి నారాయణ సారయ్య సతీష్ పాల్గొన్నారు.



సేవాలాల్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-మహాముత్తారం

బంజారాల ఆరాధ్యదైవం శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ 285వ జయంతి వేడుకలను ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రంలో లంబాడీ తండావాసులు ఘనంగా జరుపుకున్నారు. పురుషులు పొద్దున్నే స్నానాలు ఆచరించి కట్టెల పొయ్యిలను తయారు చేసి పలు రకాల వంటలు (నైవేద్యం) తయారు చేశారు. సేవాలాల్ మహారాజ్‌కు భోగ్‌బండార్‌లో కడావో (బెల్లంతో చేసిన ప్రసాదం) మేరామా యాడికి మేకపోతు బలి ఇచ్చి (సోళాయి) వండి నైవేద్యం సమర్పించారు. తండా వాసులంతా ఇంటికో కొబ్బరికాయ తెచ్చి కొట్టారు. అనంతరం ప్రసాదం, సోళాయిని పంచి పెట్టి భక్తిశ్రద్ధలతో మొక్కులు సమర్పించారు. వేడుకల్లో భాగంగా మహిళలు, పురుషులు లంబాడా నత్యాలు చేశారు. రోజంతా ఆటలు ఆడుతూ ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో తండా నాయకులు గుజురోత్ రాజునాయక్, ఆలోత్ జగ్గు నాయక్, బానోత్ దస్రునాయక్, పాల్గొన్నారు.



కేజీకేఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలో ఆదివారం కల్లు గీత కార్మిక సంఘం (కేజీకెఎస్) జిల్లా కార్యదర్శి బత్తిని శివశంకర్‌గౌడ్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు మార్క కొమురయ్యగౌడ్, కార్యదర్శి లేదన్న సమ్మయ్యగౌడ్, గౌడ సంఘం మాజీ అధ్యక్షులు అరెల్లి శంకర్ గౌడ్, రాజుగౌడ్, రాజగోపాల్‌గౌడ్, మొగిలిగౌడ్, వెంకటేశ్వర్లుగౌడ్, సంఘం నాయకులు అర్జున్‌గౌడ్, స్వామిగౌడ్, చిన్న మొగిలిగౌడ్, రామ్మోహన్‌గౌడ్, అశోక్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



మతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని రాపల్లికోటకు చెందిన బొచ్చు రాజు శుక్రవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మతి చెందాడు. ఆయన కుటుంబ సభ్యులకు అఖిలభారత మహాసభ రాపల్లికోట గ్రామ శాఖ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా మతుని ఇంటికి వెళ్లి మతునికి నివాళు లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ మతుని కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం మండల నాయకులు కాట్రేవుల లచ్చయ్య యాదవ్, గ్రామ శాఖ అధ్యక్షుడు పంచిక మల్లేష్, యాదవ్ మండల నాయకులు రాజయ్య, గడ్డం కొమరయ్య, కాట్రేవుల నవీన్, పంచిక వెంకటస్వామి, బత్తిని మల్లేష్, బట్టి శ్రీనివాస్, దేనిమేన కిష్టస్వామి, బట్టి శ్రీనివాస్, లింగయ్య, బక్కసట్ల కొమురయ్య పాల్గొన్నారు.



తాటి వనాల రక్షణకు బ్యారిక్స్ ట్రాప్ ఏర్పాటు

బ్యారిక్స్ ట్రాప్‌తో మొగి పురుగుల నియంత్రణ

పరుషురాంపల్లి గీత కార్మికుల వినూత్న ప్రయత్నం

నవతెలంగాణ-గణపురం

మొగి పురుగు నుండి తాటి వనాల రక్షణకు బ్యారిక్స్ ట్రాప్ ఏర్పాటుకు, బస్వరాజుపల్లి, పరశురాంపల్లి గీత కార్మికులు శ్రీకారం చుట్టారు. మొగి పురుగు వల్ల తాటి వనాలు పూర్తిగా మత్యువాత పడుతుండడంతో గీత కార్మికులందరూ సొసైటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఒక్క ఎకరం విస్తీర్ణంలో ఒక ట్రాపు సరిపోతుందని గీత కార్మికులు తెలిపారు. గౌడ్‌ల జీవనోపాధిని కాపాడుకునేందుకు ఈ ప్రక్రియ ఎంతో మేలు చేస్తుందని వారు తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గీత కార్మికులందరూ ఈ ట్రాప్‌లను ఉపయోగించి మొగి పురుగులను నియంత్రించవచ్చన్నారు.





తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

జిల్లాలో దెబ్బతిన్న చెరువులు మరమ్మత్తులు చేపట్టాలి

అధికారులు భాగస్వామ్యం కావాలి

నియోజకవర్గ అభివద్ధికి ప్రత్యేక కృషి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ-భూపాలపల్లి

రానున్న వేసవిని దష్టిలో పెట్టుకుని జిల్లాలోని అన్ని గ్రామాల ప్రజలకు తాగు నీటి సమస్య రాకుండా చూడాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావు జిల్లా అధికారులను ఆదేశించారు. ఆదివారం భూపాలపల్లి పట్టణంలోని మున్సిపల్ కౌన్సిల్ హాల్ లో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి అధ్యక్షతన జెడ్పీ సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రానున్న వేసవిని దష్టిలో పెట్టుకుని జిల్లా ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా చూడాలని, అవసరమైతే రెండు, మూడు రోజుల్లో మండలాల వారీగా అధికారులు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసుకుని, ప్రతిపాదనలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. వచ్చే ఖరీఫ్ నాటికి జిల్లా వ్యాప్తంగా దెబ్బతిన్న చెరువులు, కుంటలు మరమ్మ త్తులు చేసి రైతులకు సాగు నీటి సమస్య రాకుండా చూడాలని అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలో రేగొండ మండలంలోని కోటంచ గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహాస్వామి దేవాలయం, బుగులోని శ్రీ వేంకటేశ్వరస్వామి, పాండవులగుట్ట ప్రాంతాలకు స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డిని ఆహ్వానించి, పలు అభివద్ధి పనులకు శంకుస్థాపన చేయిస్తానని తెలిపారు. రేగొండ మండలంలోని భాగిర్తిపేట క్రాస్ రోడ్డు నుంచి కోటంచ శ్రీ లక్ష్మీ నరసింహాస్వామి దేవాలయం వరకు ఉన్న సింగిల్ రోడ్డును రూ.25 కోట్లతో డబుల్ రోడ్డు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఆ రోడ్డుకు, అనుమతులు రాగానే వెంటనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. అభివద్ధిలో అధికారులు భాగస్వామ్యం కావాలని, అటు ప్రజాప్రతినిధులు ఇటు అధికారులు సమన్వయంతో పని చేస్తేనే జిల్లా, నియోజకవర్గం అభివద్ధి చెందుతుందని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, జడ్పి సిఈవో విజయలక్ష్మీ, ట్రైయిని కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, జడ్పీ వైస్ చైర్పర్సన కళ్లెపు శోభ రఘుపతిరావు జిల్లాలోని అన్ని మండలాల జడ్పిటీసిలు, ఎంపీపీలు, అధికారులు పాల్గొన్నారు.

పట్టణ అభివద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

భూపాలపల్లి పట్టణ అభివృద్ధికి రూ.3కోట్లతో శంకుస్థాపన



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

రాష్ట్ర ప్రజల మౌలిక వసతుల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో రూ.3 కోట్ల అభివద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఎమ్మెల్యే పర్యటన సందర్భంగా ప్రజలు భారీ సంఖ్యలో హాజరై ఘన స్వాగతం పలికారు. మున్సిపాలిటీ పరిధిలోని పుల్లూరురామయ్యపల్లి రూ.29లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు, మంజునగర్ బీసీ కాలనీ సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.60లక్షలు, రెడ్డి కాలనీ సీసీడ్రైన్, సీసీ రోడ్డు నిర్మాణానికి 25 లక్షలు,రెడ్డి కాలనీ ఎమ్మార్వో ఆఫీస్ సీసీరోడ్డు 25 లక్షలు, రాంనగర్ సీసీ డ్రైన్ నిర్మాణనీకి రూ.25 లక్షలు పనులకు ఎమ్మెల్యే సత్య నారాయణరావు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతూ పట్టణాల అభ్యున్నత కోసం కషి చేస్తుందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వాలు ప్రజలను మాయమాటలతో నమ్మించి మోసం చేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలతో పాటు ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలను పార్టీలకు అతీతంగా సంక్షేమం ద్వారా ఆదుకుంటామని అన్నారు. అధికారులు నిత్యం పట్టణాలు పర్యటించి ప్రజా సమస్యల సాధన కోసం కషి చేయాలని అన్నారు. అభివద్ధి పనుల్లో నాణ్యత కొరవడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. శంకుస్థాపనలు చేసిన పనులను త్వరితగతిన పూర్తి చేసి పట్టణ ప్రజలకు ఉపయోగంలోకి తేవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి రాజేశ్వర్, కాంగ్రెస్ జిల్లా నాయకులు అప్పం కిషన్, బుర్ర కొమురయ్య, పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, క్యాత రాజ్ సాంబమూర్తి, మున్సిపల్ కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్, తొట్ల సంపత్, ముంజాల రవీందర్, సిరుప అనిల్, కురుమిళ్ల రజిత శ్రీనివాస్, పిల్లలమర్రి శారద నారాయణ, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణా లారీలు అడ్డగింత

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల నుంచి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక లారీలు నడుస్తున్నాయంటూ ఆదివారం రాత్రి గ్రామస్తులు అడ్డుకున్నారు.పెద్దపల్లి జిల్లా, ముత్తారం మండలంలోని అడవిశ్రీరాంపూర్ గ్రామపరిదిలోని ఇసుక క్వారీ నుంచి గత నెల రోజులుగా యథేచ్ఛగా ఇసుక లారీలు నడుస్తున్నాయంటూ గ్రామస్తులు మండిపడ్డారు.ఒక వే బిల్లుపై నాలుగైదు రోజులుగా అదే తేదీ చూపిస్తూ అక్రమంగా ఇసుకను తరలిస్తూ దళారులు సొమ్ముచేకుంటున్నట్లుగా ఆరోపించారు. ఇసుక లారీలు పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి మీదుగా వెళ్ళాలి.కానీ ఖమ్మంపల్లి బ్రిడ్జి నిర్మాణం పూర్తి కావడంతో ఇదే అదునుగా భావించిన ఇసుక దళారులు బ్రిడ్జిపై నుంచి తాడిచెర్ల మీదుగా రాత్రి,పగలు అనే తేడా లేకుండా, గ్రామపంచాయితీ నుంచి ఎలాంటి అనుమతులు పొందకుండా ఇసుక వ్యాపారులు మూడు పువ్వులు, ఆరు కాయలుగా రెచ్చిపోవడంతో ఇళ్లపై దుమ్ముదులి పడుతుందని గ్రామస్తులు ఆదివారం నాలుగు ఇసుక లారీలను అపి ఆందోళన చేపట్టారు. అనంతరం కొయ్యూర్ పోలీసులకు సమాచారం ఇచ్చారు.కొయ్యూర్ పోలీసులు



సంఘటన స్థలానికి చేరులోని నాలుగు లారీలను కొయ్యూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.తరలించిన ఇసుక లారీలకు వే బిల్లులు లేకుండా అక్రమంగా నడుస్తున్నాయా.? .వేబిల్లులు ఉన్న తేదీలు సరిగ్గా ఉన్నాయా.? ఉన్నా లారీల రవాణాకు తాడిచెర్ల నుంచి అనుమతులు ఉన్నాయా.? లేదా అనేది రెవెన్యూ,పారెస్ట్,మైనింగ్, పంచాయతీ అధికారులు విచారించి చెప్పాల్సి ఉంది.

నేడు చలో హైదరాబాద్

నవతెలంగాణ-మొగుళ్లపల్లి

ధూపదీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డి.వాసుదేవ శర్మ ఆధ్వర్యంలో ఈ నెల 20న మధ్యాహ్నం తలపెట్టిన ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి రాష్ట్రంలోని ప్రతీ ధూపదీప నైవేద్య అర్చకుడు హాజరై జయప్రదం చేయాలని ధూపదీప నైవేద్య అర్చక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇంద్రపాల మహాదేవు కోరారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆధ్రప్రదేశ్ మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రవేశపెట్టిన ధూపదీప నైవేద్య పథకం ప్రస్తుతం రాష్ట్రంలో రూ.6500ల అమలు అవుతుందన్నారు. జీవన వ్యయం పెరగడం, ప్రభుత్వం ఇచ్చే 6 వేలు సరిపోవడం లేదని అవి కూడా రెగ్యులర్ గా ఇవ్వకపోవడంతో అర్చకుని కుటుంబ పోషణకు, దేవునికి ధూపదీప నైవేద్యాలు సమర్పించడానికి ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏడు నెలల క్రితం నూతనంగా నియామకమైన అర్చకులకు ఈనాటికీ ఒక్క రూపాయి కూడా గౌరవ వేతనం రాలేదని, అందువల్ల కనీస వేతనం, ఉద్యోగ భద్రతలు ప్రధాన ఎజెండాగా శాంతియుతంగా ఛలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించి సీఎం రేవంత్‌రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖలకు వినతి పత్రం సమర్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే అర్చక సంఘం నాయకులు గానీ అర్చకులు గానీ ఎలాంటి ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయకుండా పూర్తి సమన్వయంతో శాంతియుతంగా పాల్గొనాలని ఆయన కోరారు.

కుల గణనపై

అసెంబ్లీ తీర్మానం చారిత్రాత్మకం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

కామారెడ్డి అసెంబ్లీ ఎన్నికల ప్రచార సభలో కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ హామీలో భాగంగా కుల గణనపై హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడంతో తెలంగాణ రాష్ట్ర శాసనసభలో శుక్రవారం బీసీ కుల గణనకు తీర్మానం ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదించి కుల గణనకు రూ.150 కోట్ల నిధులు కేటాయించడం చారిత్రాత్మక ఘట్టమనిబీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పంతకాని శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటన పేర్కొన్నారు. కుల గణన వల్ల రాజకీయంగా, సామాజికంగా వెనుకబడ్డ బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. కుల గణనకు తీర్మానం చేయడమే కాకుండా చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. కుల గణన పూర్తి కాగానే బీసీల పంచాయతీరాజ్ రిజర్వేషన్లను 22 నుండి 42 శాతానికి పెంచాలని కోరారు. రాబోయే పార్లమెంట్ స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు ఎక్కువ అవకాశాలు కల్పించాలన్నారు. ప్రతి మండలానికి బీసీ గురుకులాలను ఏర్పాటు చేసి సొంత భవనలను నిర్మించాలని కోరారు. అలాగే కామారెడ్డి లో ఎన్నికల ప్రచార సభలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన బీసీ డిక్లరేషన్ తీర్మాన హామీని కూడా నెరవేర్చి అధిక నిధులు కేటాయించాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు శాసనసభలో తీర్మానం చేసి ఏకగ్రీవంగా ఆమోదింపజేసి నిధులు కేటాయించినందుకు సీఎం రేవంత్‌రెడ్డికి పంతకాని శ్రీనివాస్ ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.



జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మొగుళ్లపల్లి

మండలంలోని ముల్కలపల్లి, మొగుళ్లపల్లి గ్రామాల మధ్య ఈ నెల 21 నుండి 24 వరకు జరిగే సమ్మక్క సారలమ్మ మినీ మేడారం జాతర ఏర్పాట్లను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆదివారం పరిశీలించారు. జాతరలో సందర్శకులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని విధాలా వసతులు కల్పించాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు తక్కలపల్లి రాజు, నడిగోటి రాము, క్యాతరాజు రమేష్, ఎండి రఫీ, బండారి కొమురయ్య నీల రాజు, శ్రీనివాస్ ఉన్నారు.



సుమధుర గాత్రంతో ఆకటుకుంటున్న వెంకటేశ్వర్లుగౌడ్

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలంలోని లక్ష్మారెడ్డిపల్లికి చెందిన పేదింటి ముద్దుబిడ్డ మేడిపల్లి వెంకటేశ్వర్లుగౌడ్ తన సుమధురమైన గాత్రంతో అందరిని ఆకటుకుంటున్నాడు. బాల్యంలో కాలక్షేపానికి పాటలు పాడటం అలవాటు చేసుకుని సినీ, జానపద, సాంస్కృతిక గేయాలను ఆలపిస్తూ పలువురి మన్ననలు పొందుతున్నాడు. ప్రస్తుతం ఈయన స్నేహ గీతం మ్యూజికల్ ఈవెంట్స్ బందం ద్వారా వివాహాది పలు శుభకార్యాలలో వేదికల ద్వారా ప్రదర్శనలిస్తూ రాణిస్తూ అరుదైన గౌరవ మన్ననలు పొందుతున్నారు.కళాకారులకు అందరూ తమవంతు ప్రోత్సాహాన్ని అందించాలని కోరారు.



కాళేశ్వరం ఎస్సైని కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

కాళేశ్వరం ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై భవానిసేన్‌ను ఆదివారం బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మెంగాని అశోక్, సీనియర్ నాయకులు గంధసిరి సత్యనారాయణ, గంధసిరి మధుసూదన్, గ్రామ శాఖ అధ్యక్షుడు మంగాయి లక్ష్మణ్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎస్సైని శాలువాతో సన్మానించి స్వీట్లు పంచుకున్నారు.



బాధిత కుటుంబానికి యాదవ సంఘం సాయం

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని మెట్‌పల్లి గ్రామానికి చెందిన పిట్టల సారయ్య ఇటీవల భూపాలపల్లి పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మతి చెందాడు. ఆదివారం అఖిలభారత మహాసభ గ్రామ శాఖ యాదవ సంఘం ఆధ్వర్యంలో మతుని కుటుంబానికి రూ.1500లు, 25కిలోల బియ్యం, వంటనూనె నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదవ్ గ్రామ శాఖ అధ్యక్షుడు మొగిలి మధుకర్ యాదవ్, ఉపాధ్యక్షుడు ముల్కల మండల నాయకులు కోటపాక మల్లేష్‌యాదవ్, యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఏవైఎస్ హడక్ కమిటీ కన్వీనర్‌గా 'మంతెన'

నవతెలంగాణ-మల్హర్‌రావు

అంబేద్కర్ యువజన సంఘం హడక్ కన్వీనర్‌గా మండలంలోని మల్లారం గ్రామానికి చెందిన మంథని సమ్మయ్యను ఆదివారం ఏకగ్రీవం ఎన్నుకున్నట్టు అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ప్రేమ్‌సాగర్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కేశారపు నరేశ్ తెలిపారు. అనంతరం కొయ్యూర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీవర్గాలపై జరుగుతున్న అసమానతలు, దాడులు ఖండించాలని, అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ప్రతి గ్రామంలో వివరించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జోగుల రాజు, ఉపాధ్యక్షుడు తాండ్ర మల్లేష్, లంబాడీ పోరాట హక్కుల సమితి జిల్లా అధ్యక్షుడు అజ్మీరా సమ్మయ్య నాయక్, అక్కపాక సమ్మయ్య పులిగంటి రాములు, ఇందారపు ప్రభాకర్, ముత్తయ్య, కిషన్ పాల్గొన్నారు.

మహాముత్తారం ఎస్సైగా మహేందర్

నవతెలంగాణ-మహాముత్తారం



మహాముత్తారం నూతన ఎస్సైగా మహేందర్ కుమార్ యాదవ్ ఆదివారం బాధ్యతలు తీసుకున్నారు. భూపాలపల్లి జిల్లా ఎస్పీలో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న మహేం దర్ కుమార్ యాదవ్ బదిలీలో భాగంగా మహాముత్తారం ఎస్సైగా బాధ్యతలు తీసుకున్నారు.

5

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక



ములుగు

21 నుంచి 24 వరకు

మేడారం మహాజాతర

సోమవారం | ఫిబ్రవరి 19, 2024 | www.navatelangana.com

మంత్రుల పర్యటన ఏర్పాట్ల పరిశీలన

నవతెలంగాణ-తాడ్వాయి

మేడారంలో సోమవారం రెవెన్యూ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి , దేవాదాయ ధర్మాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పంచాయతీ రాజ్ స్త్రీ- శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పర్యటించనున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజతో కలిసి అమ్మవార్ల గద్దెల ప్రంగణాలను, హరిత హోటల్ , ఆర్టీసీ బస్టాండ్, చిలకల గుట్ట పరిసర ప్రాంతాల్లో జరుగుతున్నా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారి రాజేందర్, ప్రోటోకాల్ అధికారి రాజ్‌కుమార్, స్థానిక ఎమ్మార్వో రవీందర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.



జనారణ్యంలా మేడారం జాతర



వన దేవతలను దర్శించుకుంటున్న సందర్శకులు

నవతెలంగాణ-తాడ్వాయి

మేడారం జాతరకు సందర్శకులు రోజురోజుకు పెరుగుతున్నారు. వనదేవతలను దర్శించుకునేందుకు.. దేశం నలుమూలల నుంచి గిరిజనులు మేడారానికి తరలివస్తున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా.. ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఇప్పటికే కోటి మందికిపైగా భక్తులు దర్శించుకున్నట్టు తెలుస్తోంది. మేడారంలో ఎటు చూసినా.. జనాలే కనిపిస్తున్నారు. జంపన్న వాగులో స్నానాలు ఆచరించి.. అమ్మవార్లను దర్శించుకునేందుకు వస్తున్నారు. క్యూ లైన్లలో నిలుచుని అమ్మవారి నామస్మరణ చేస్తున్నారు. ఇప్పటికే ప్రముఖులు సైతం దర్శనం చేసుకుంటున్నారు. రాష్ట్ర మంత్రులు సీతక్క కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు డైరెక్టర్లు ముఖ్యమైన ప్రభుత్వ పెద్దలు వివిధ పార్టీల రాజకీయ నేతలు వనదేవతలను దర్శించుకుని.. ఎత్తు బంగారం సమర్పించుకున్నారు. రాష్ట్ర మంత్రులు సైతం.. మేడారాన్ని దర్శించుకున్నారు. మంత్రి సీతక్క అక్కడే ఉండి పర్యవేక్షిస్తున్నారు. రెండేండ్లకోసారి జరిగే జాతరకు తెలంగాణతో పాటు ఏపీ, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో రానున్నారు.









మల్లూరుకు పోటెత్తిన సందర్శకులు

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన మల్లూరు హేమాచల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి ఆదివారం సందర్శకులు పోటెత్తారు. తాడ్వాయి మండలంలోని మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లి తిరిగి తమ ఇండ్లకు వెళుతున్న సందర్శకులు మల్లూరుకు వస్తుండడంతో ఆలయ పరిసరాలు యాత్రికులతో కిటకిటలాడుతున్నాయి. దర్శనానికి వచ్చిన సందర్శకులకు ఆలయ అర్చకులు పూజలు చేసి తీర్థ ప్రసాదాలను ఇవ్వడంతో పాటు క్షేత్ర పురాణాన్ని వివరించారు.



మేడారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్‌ను కలిసిన రవి

నవతెలంగాణ -తాడ్వాయి

మేడారం మహా జాతర ఉత్సవ కమిటీ చైర్మన్ లచ్చు పటేలను ఆదివారం ఏఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు కొప్పుల రవి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మేడారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ లచ్చు పటేల్‌ను నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.అనంతరం మంత్రి సీతక్కకు ధన్యవాదాలు తెలిపారు. మేడారం జాతరకు ఫిబ్రవరి 21, 22, 23 తేదీలలో 24తేదీలలో నాలుగు రోజులు సెలవు ప్రకటించేలా మంత్రి సీతక్కతో మాట్లాడి కషి చేస్తానని హామీ ఇచ్చారు.



జ్వాలా ట్రస్ట్ ఆర్థికసాయం

నవతెలంగాణ-మంగపేట

ప్రమాదవశాత్తు గోదావరిలో పడి చనిపోయిన మండలంలోని రమనక్కపేట గ్రామానికి చెందిన ముష్కా గ్రేస్మంత్ కుటుంబానికి ఆదివారం జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు రూ.3వేల నగదు, 25 కిలోల బియ్యాన్ని అందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ మాట్లాడుతూ రెక్కాడితే గానీ డొక్కాడని గ్రెస్మంత్ కుటుంబానికి తమవంతు సహాయాన్ని అందించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జ్వాలా చారిటబుల్ గౌరవసలహదారులు కొలగట్ల నరేష్‌రెడ్డి, ఈక రాజేష్ , ప్రధానకార్యదర్శి మునిగల రాకేష్, కార్యవర్గసభ్యులు గోలి నరేష్, ఓదెల సుధీర్, ఎండీ ఇంతియాజ్ పాల్గొన్నారు.



తాడ్వాయి ప్రజలను ఆర్చ్ గేట్ ద్వారా పంపించాలి

నవతెలంగాణ -తాడ్వాయి

తాడ్వాయి మండలంలోని కాటాపూర్, గంగారం, బీరెల్లి, రంగాపూర్, దామరవాయి, నర్సాపూర్ గ్రామాలల నుంచి మేడారం వెళ్లే వారిని తాడ్వాయి ఆర్చ్ గేట్ నుంచి పంపించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. వనదేవతల దర్శనానికి పస్రా నుంచి 50కిలోమీటర్లు తిరిగి వెళ్లాలంటే ఇబ్బందులు ఎదురవుతాయని సంబంధిత ఉన్నతాధికారులను వేడు కుంటు న్నారు. మేడారం మహా జాతర స్థానిక మండల కేంద్రంలోని జరిగితే తాము ఎక్కడి నుండో చుట్టూ తిరిగి సుమారు 50 నుండి 70 కిలోమీటర్ల దూరం నుండి మేడారం చేరుకోవాలంటే ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి, ములుగు ఎస్పి శబరిస్, ఐటీడీఏ పీవో అంకిత్ లు పునరాలోచించి మండల ప్రజలను తాడ్వాయి ఆర్చ్ నుంచి పంపించాలని కోరారు.

మంత్రి శ్రీధర్‌బాబుకు ఎండీ మతిన్ కృతజ్ఞతలు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

జాతీయ ఉపాధి హామీ పథకం కింద మహదేవ్‌పూర్ మండల అభివృద్ధి కోసం రూ.2 కోట్లు మంజూరు చేయడంతో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ మతిన్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. మహాదేవపూర్ మండలానికి మరిన్ని అభివద్ధి నిధులకు మంజూరు చేయాలని ఆయన కోరారు.



కార్యకర్తలను కాపాడుకుంటా : సూర్య

నవతెలంగాణ-మంగపేట

పార్టీ కోసం పాటు పడే ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల యూత్ ఇంఛార్జి ధనసరి సూర్య అన్నారు. ఇటీవల ప్రమాదవశాత్తు గోదావరిలో పడి మృతి చెందిన ముష్కా గ్రీస్మాంత్ దశదిన కర్మకు ఆదివారం సూర్య హాజరై మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం ఆర్థికసాయం అందజేశారు. నియోజకవర్గంలోని ప్రతి కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వల్లిపల్లి శివప్రసాద్, జిల్లా ప్రచార కార్యదర్శి సింగిల్ విండో డైరెక్టర్ కొడం బాలకష్ణ, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు కొంకతి సాంబశివరావు, గ్రామ అధ్యక్షులు ఇందారపు లక్ష్మణరావు, సీనియర్ నాయకులు పైయ్యావుల బాబురావు,వీర్ల సత్యనారాయణ, బోనుగు లవకుమార్, చదలవాడ సాంబాశివారావ్, బోనుగు చంద్రమోహన్, అనిల్, నాగసతీష్, సత్య నారాయణ, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

పీఆర్సీలో న్యాయం చేయాలి

నవతెలంగాణ-మంగపేట

అటవీ పరిరక్షణలో అహర్నిశలు పని చేస్తున్న అటవీ శాఖ ఉద్యోగుల శ్రమను గుర్తించి రాబోయే పిఆర్సి లో సముచిత స్థానం కల్పిస్తూ ఇతర యూనిఫామ్ శాఖలతో సమాన వేతనం కల్పించాలని ములుగు డివిజన్ ఆర్గనైజింగ్ సెక్రటరి కోటేశ్వర్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పిఆర్సి లో అటవీ శాఖ ఉద్యోగులకు సరైన వేతనం లేని కారణంగా వారి కుటుంబాలు ఆవేదన చెందుతున్నాయన్నారు. తమ ధన, మాన, ప్రాణాలను సైతం లెక్కచేయకుండా 24 గంటలు అటవీ రక్షణలో ఉంటున్న అటవీశాఖ ఉద్యోగులు సరైన వేతనాలు లేక అప్పుల పాలవు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ బాధ్యతలలో భాగంగా ఎల్లప్పుడు అడవి లో వుంటూ పోడుదారులతో, కలప స్మగ్లర్‌లతో , వేటగాళ్లతో, ఇతర అసాంఘీక శక్తులతో నిత్యం ఘర్షణ అనుభవిస్తు, కుటుంబాలకు దూరంగా ఉంటూ మానసికంగా చాలా వేదనకు గురవుతున్నామని అన్నారు. ఇతర యూనిఫామ్ శాఖలతో పోలిస్తే అటవీ శాఖ ఉద్యోగులకు ఇచ్చే రిస్క్ అలవెన్స్, దోబి అలవెన్స్, నూతనంగా ఏజెన్సీ లోని అటవీ శాఖ లో చేరిన ఉద్యోగులకు కల్పించాలని అన్నారు. సంవత్సరానికి రెండు సార్లు యూనిఫామ్ అలవెన్స్ ఇవ్వాలని కోరారు. అటవీ ఉద్యోగులు ఇరవై నాలుగు గంటలు అందుబాటులో ఉంటున్నప్పటికీ కనీసం 8గంటలు విధులు నిర్వర్తించే వారితో సమానంగా కూడా జీతాలు రాని పరిస్థితి ఉందన్నారు. విధి నిర్వహణలో గాయపడ్డ, మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు ఇచ్చే ఫండ్ ని పెంచాలని కోరారు. ఉద్యోగులకు క్యాష్ లెస్ ట్రీట్‌మెంట్ అందించాలని, ట్రీట్మెంట్ అమౌంట్ పరిధి పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు.త్వరలో మంత్రులను, ఉన్నత అధికారులను కలిసి తమ విజ్ఞప్తులను అందచేస్తామని వెల్లడించారు.





వ్యవసాయం చేయడం అదష్టం

సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్

నవతెలంగాణ-ములుగు

దేశానికి అన్నం పెట్టే రైతన్న చేసే వ్యవసాయ పనులు చేయడం అదష్టంగా భావించాలని మానుకోట సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు. ఆదివారం సెలవు రోజు కావటంతో ములుగు మండలం జంగాలపల్లి గ్రామ శివారులో ఉడత శ్రీదేవి-రమేష్ దంపతుల వరి పొలంలో తస్లీమా నాట్లు వేశారు.మధ్యాహ్నం మహిళలతో కలిసి అన్నం తిన్నారు. రోజంతా పని చేసినందుకుగాను రూ.300 తీసుకున్నారు. తదుపరి తస్లీమా మాట్లాడుతూ ఈ రోజుల్లో వ్యవసాయాన్ని చాలా మంది సంక్లిష్టమైన పనిగా భావిస్తున్నారని, కానీ వ్యవసాయం, రైతులు లేకపోతే మానవ మనుగడే కనుమరుగవుతుందని అన్నారు. వ్యవసాయాన్ని భారంగా కాకుండా బాధ్యతగా భావించాలని, సష్టికి ఆహారం అందించే వ్యవసాయ రైతు కూలీగా పని చేయడం అదష్టంగా భావించాలని తస్లీమా తెలిపారు. యువత సైతం అధునాతన పద్ధతిల్లో పంటలు సాగు చేసి అధిక దిగుబడులు సాధించాలన్నారు. ప్రతి ఒక్కరూ అన్నదాతలకు చేదోడు వాదోడుగా ఉండాలని తస్లీమా కోరారు. తాను తీసుకున్న కూలీ డబ్బులకు మరికొంత కలిపి పేద మహిళ కూలీకి ఇచ్చిన తస్లీమా దాతత్వం చాటుకున్నారు.

ఆర్టీసీ డిపో క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

ఈ నెల 21 నుండి కొనసాగే మేడారం మహా జాతరకు సత్తుపల్లి డిపోకు చెందిన ఆర్టీసీ అధికారులు ఆదివారం ఏటూరు నాగారంలో డిపో క్యాంపు ఏర్పాటు చేశారు. ఎస్సై కష్ణ ప్రసాద్ డిపోను ప్రారంభించారు. ఏటూరు నాగారం నుండి మేడారంకు ఆదివారం నుండి శనివారం వరకు బస్సులను నడపనున్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సుదూర ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలకు మేడారం చేరుకునేందుకు వారం రోజులపాటు బస్సులు నడుపుతూ ఈ ప్రాంత ప్రయాణికులకు అమ్మవారిని దర్శించుకునే భాగ్యాన్ని కల్పిస్తున్న సత్తుపల్లి డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి నీ ప్రత్యేకంగా అభినందించారు. ఏటూరు నాగారం నుండి మేడారంకు పెద్దలకు టికెట్ 80 రూపాయలు, పిల్లలకు టికెట్ 50 రూపాయలుగా నిర్ణయించినట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. కాగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు మేడారం రాకపోకలకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్నట్లు ఆర్టిసి అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డిపో అసిస్టెంట్



మేనేజర్ పి విజయ వీ దామోదర్ రెడ్డి, విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావు, ఎస్ రామకష్ణ, వెంకటయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సొసైటీ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానాన్ని బలపరుస్తున్నా : తోటపల్లి ప్రశాంత్

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

సింగిల్‌విండో చైర్మన్ చల్లా నారాయణరెడ్డిపై చేపట్టిన అవిశ్వాస తీర్మాణాన్ని తాను బలరుస్తున్నానని సింగిల్ విండో డైరెక్టర్ తోటపల్లి ప్రశాంత్ తెలిపారు. గతంలో చల్లా నారా యణరెడ్డి అధికార దుర్వినియోగానికి ప్రతీకారంగా, తన కుటుంబా నికి చేసిన అన్యాయాన్నికి ప్రతీకారంగా అవిశ్వాస తీర్మానాన్ని బలపరుస్తున్నానని ప్రశాంత్ పేర్కొన్నారు.



బిడెం ఆనంద్‌కు పలిమెల ఎస్సై అభినందన

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

ఇటీవల వెలువడిన పోలీస్ కానిస్టేబుల్స్ ఫలితాలలో మహాదేవపూర్ ఉమ్మడి మండలంలోని పంకెన గ్రా మానికి చెందిన బిడెం ఆనంద్ ఉద్యోగం సాధించడంతో ఆదివారం పలిమెల ఎస్సై తమాషారెడ్డి అభి నందించారు. ఎస్సై మాటా్లడుతూ కష్ట పడి కా కుండా ఇష్టపడి చదివితే ఏదైనా సాధించొచ్చు అన్నారు. పోలీస్ ఉద్యోగం అంటే మక్కువ ఉండి పేదరికంతో చదవలేని వాళ్లకు తప్పకుండా పోలీస్ శాఖ నుంచి సహాయం చేస్తామని తెలిపారు. పలిమెల మండలంలోని నిరుద్యోగులు, ఇతర ప్రభుత్వ ఉద్యోగాలకు సన్నద్ధమయ్యే వారికి సలహాలు, సూచనలు ఇస్తామని, మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.



నూతన వధూవరులకు ఆశీర్వచనాలు

నవతెలంగాణ-ఇనుగుర్తి

నెల్లికుదురు మండలంలోని అమూల్య గార్డెన్లో ఇనుగుర్తి టౌన్ యాదవ సంఘం ఉప అధ్యక్షుడు బండి వెంకన్న కుమారుడు రాజ్ కుమార్, శ్రావిక వివాహాది శుభకార్యానికి తొర్రూర్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ విజయ్ యాదవ్, సీనియతండా మాజీ సర్పంచ్ అరుణ హరిచంద్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాడబోయిన కుమార్, గణేష్, సంతోష్, యాకన్ననాగరాజు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

ఆర్టీసీ డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-పాలకుర్తి



మండలంలోని వల్మిడి గ్రామానికి చెందిన రామరాజు యాదగిరి రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ హనుమకొండలో మృతి చెందడంతో ఆదివారం సిద్దార్థ విద్యాలయం ప్రిన్సిపాల్ జక్కుల రవీందర్, వల్మిడి గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులు వీరమల్ల బాబయ్య, దోకూరు రాజయ్య, దోకూరు రాములు, దోకూరు సైదులు, వీరమల్ల రంజిత్,తండ మల్లయ్య, పోతు గంటి నర్సయ్య, తండ యాదగిరి, కాసర్ల యాదగిరి, కొండ గణేష్, కూటికంటి శ్రీనివాస్‌లు యాదగిరి కుటుంబానికి బాసటగా నిలిచారు. యాదగిరి కుటుంబ సభ్యులకు 50 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ డ్రైవర్‌గా పనిచేస్తున్న యాదగిరి ప్రమాదవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమన్నారు. యాదగిరి మృతి వల్మిడి గ్రామానికి తీరని లోటన్నారు. యాదగిరి కుటుంబానికి అండగా ఉండి ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

మూఢనమ్మకాలతో మోసపోవద్దు : ఎస్ఐ ప్రసన్నకుమార్

నవతెలంగాణ-పాలకుర్తి



మూఢనమ్మకాలతో ప్రజలు మోసపోవద్దని, ప్రజలు అప్రమత్తంగా ఉంటూ మూఢనమ్మకాల నివారణకు చైతన్యవంతులు కావాలని పాలకుర్తి ఎస్సై మోడం సాయి ప్రసన్నకుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని ముత్తారంలో జాగృతి పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో కళ ప్రదర్శన నిర్వహించి ప్రజలకు మూఢనమ్మకాలతో పాటు బాల్య వివాహాలు, మత్తు పానీయాల నిషేధం పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సాయి ప్రసన్న కుమార్ మాట్లాడుతూ యువతతో పాటు విద్యార్థిని విద్యార్థులు మత్తు పానీయాలకు బానిస కాకూడదని సూచించారు. విద్యపై దృష్టి పెట్టి ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు. నేరాల నివారణకు గ్రామాల్లో సీసీ కెమెరాలను గ్రామస్తులు, ఉద్యోగస్తుల సహకారంతో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. బాల్యవివాహాల వల్ల వచ్చే అనర్థాలను ప్రజలకు వివరించారు. బాల్యవివాహాలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాలకు పాల్పడే వారిపై 1930 సైబర్ టోల్ ఫ్రీ నెంబర్‌కి సమాచారం ఇవ్వాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100ను ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాబృందం ఇంచార్జి ఎఎస్ఐ నాగమణి, కళాబృందం సభ్యులు విలియమ్, వెంకటేశ్వర్లు, రత్నయ్య, శ్రీనివాస్, నారాయణ, విక్రం రాజు, పాలకుర్తి పోలీస్ సిబ్బంది డి.శ్రీనివాస్, భాస్కుల భాస్కర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

దళితుల మధ్య చిచ్చుపెట్టే మోడీకి ఓటమి తప్పదు

- మాల మహానాడు జాతీయ అధ్యక్షులు రామ్మూర్తి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



బీజేపీ పార్టీ అంతమే మాలల పంతమని, దళితుల మధ్య చిచ్చుపెట్టే మోడీకి ఓటమి తప్పదని మాల మహానాడు ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు డాక్టర్ పసుల రామ్మూర్తి ధ్వజమెత్తారు. ఆదివారం నియోజక వర్గ కేంద్రంలో జాతీయ ప్రధాన కార్యదర్శి పసుల యాదగిరి అధ్యక్షతన సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన రామ్మూర్తి మాట్లాడుతూ దళితుల మధ్య చిచ్చుపెట్టిన మోడీని రానున్న ఎన్నికల్లో ఓడించాలని పిలుపు నిచ్చారు. ఎస్సీ వర్గీకరణపై జడ్జిలను ఒత్తిడి చేస్తున్నారని మండి పడ్డారు. అనంతరం నియోజక వర్గ అధ్యక్షులుగా మొగ్గం క్రిష్ణంరాజుకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పీక సదయ్య, బలిజ రాజు, కుక్కల అశోక్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపు నిర్వాహకునిపై కేసు నమోదు

నవతెలంగాణ-తరిగొప్పుల



మండల పరిధిలోని నర్సాపూర్ గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపు నిర్వహిస్తున్నారన్న పక్క సమాచారంతో శనివారం రాత్రి గ్రామంలో తనిఖీలు నిర్వహించగా గ్రామానికి చెందిన ఇరుమల్ల కోటిలింగం వద్ద 8590 రూపాయల విలువ చేసే మద్యం స్వాధీనం చేసుకున్నట్లు, మద్యాన్ని సీజ్ చేసి నిర్వాహకుడిపై కేసు నమోదు చేయడం జరిగిందని స్థానిక ఎస్సై శ్వేత ఆదివారం తెలిపారు. నిబంధన విరుద్ధంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బస్టాండ్‌లో పాయింట్ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-రఘునాథపల్లి



మేడారం జాతర సందర్భంగా రఘునాథపల్లి బస్టాండ్ ఆవరణలో భక్తుల సౌకర్యార్థం పాయింట్ ఏర్పాటు చేయాలని స్థానిక మాజీ సర్పంచ్ పోకల శివకుమార్ జనగామ ఆర్టీసీ డిపో మేనేజర్ జ్యోత్స్నాకు ఆదివారం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు దుబ్బాక నాగేష్, ఉప సర్పంచ్ మాజీ యాదరాములు, సీపీఎం నాయకులు పోరెడ్డి రాఘవ రెడ్డి, శాతరాశి రాములు, పల్లపు మురళి, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమ నిర్వహణ కోసం దరఖాస్తుల ఆహ్వానం : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లా పరిధిలో వృద్ధుల వసతి గృహం నిర్వహణ కోసం స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం కోసం ఆసక్తిగల, ఆర్థిక పరిపుష్టి కలిగి, నిర్వహణలో 25 శాతం నిధులు భరించగల శక్తి స్వచ్ఛంద సంస్థల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ సి హెచ్.శివలింగయ్య, జిల్లా సంక్షేమ శాఖ అధికారి జయంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులను పూర్తి వివరాలతో ఈ నెల 20 వరకు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సమర్పించాలని, ఇతర వివరాలకు సంక్షేమ అధికారి కార్యాలయం కలెక్టరేట్‌లో సంప్రదించాలని సూచించారు.



ఘనంగా ఉషా దయాకర్ రావు జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

టిఆర్ఎస్ యువజన విభాగం ఆధ్వర్యంలో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ యువజన విభాగం నాయకులు మాట్లాడుతూ అనేక సేవా కార్యక్రమాలు చేసి, అనునిత్యం ప్రజాసేవలో ఉంటూ అనుక్షణం దయన్న వెంట ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితం చేసిన ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్, ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి ఉషా దయాకర్ రావు ప్రజలకు మరింత సేవ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు పసుమర్తి సీతారాములు, మండల సోషల్ మీడియా విభాగం అధ్యక్షులు మంగళపల్లి వినయ్ కుమార్, అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి, కడియం విశ్వకాంత్, యాసారపు వెంకటేశ్వర్లు, చెట్టుపెల్లి సోమయ్య, బొలగాని వెంకన్న, దొనుక సైదులు, రాంబాబు, గుండాల రంజిత్, షేక్ సలీం, రవిశంకర్, బాబు రావు తదితరులు పాల్గొన్నారు.

పెద్దవంగర : ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉషాదయాకర్ రావు జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఆపార్టీ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఈదురు ఐలయ్య, శ్రీరామ్ సంజయ్ కుమార్ కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు-ఉషాదయాకర్ రావు దంపతులు చారిటబుల్ ట్రస్ట్ స్థాపించి అనునిత్యం నిరుపేదల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ మెంబర్ ఎండీ మజీబుద్దీన్, మండలయూత్ అధ్యక్షుడు కాసాని హరీష్, గ్రామాధ్యక్షులు బోనగిరి లింగమూర్తి, రెడ్డబోయిన గంగాధర్, ఆరుట్ల వెంకట్ రెడ్డి, పులిగిల్ల కుమారస్వామి, మండల ప్రచార కార్యదర్శి పులిగిల్ల పూర్ణచందర్, మాజీ సర్పంచ్ చింతల భాస్కర్, మాజీ ఉపసర్పంచ్ శ్రీరాం రాము, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిలుక బిక్షపతి, మండల సీనియర్ నాయకులు విశ్వనాథుల జ్ఞానేశ్వర్ చారి, బొల్లు సతీష్, బొల్లు కుమార్ పాల్గొన్నారు.

కులగణన హర్షణీయం

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

కులగణన చేపట్టడానికి ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయడం హర్షణీయమని యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు బస్వగాని అనిల్ గౌడ్ అన్నారు. నియోజక వర్గకేంద్రంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని, బడుగు బలహీన వర్గాలకు చేరువలో ఉండి, వారికి మేలు చేసే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న సర్వే దేశంలో సామాజిక, ఆర్థిక మార్పుకు పునాదియని అన్నారు. కులగణన తీర్మానంతో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కృతజ్ఞతలు తెలిపారు.

బీజేపీని గద్దెదించడం ఖాయం : గిరగాని బిక్షపతి గౌడ్

నవతెలంగాణ-నెల్లికుదురు

రాష్ట్రంలో బీసీ కులగణన చేపట్టని బిజెపిని గద్దెదించడం ఖాయమని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరగాని బిక్షపతి గౌడ్ అన్నారు. ఆదివారం విలేకర్లతో మాట్లాడుతూ దేశంలో దశాబ్దాల కాలంగా కనీసం బీసీల వైపు కన్నెత్తి కూడా చూడని అధికార పక్షాలు తదుపరి బీసీ ప్రధానిగా అవడం కోసం బిజెపి పార్టీ అధికారంలోకి రాగానే బీసీ కులగణన చేసి బీసీ రిజర్వేషన్లు చేస్తామని హామీ ఇచ్చినటువంటి బిజెపి ప్రభుత్వం 10 సంవత్సరాలు విజయవంతంగా పరిపాలన చేసిన కూడా కనీసం బీసీ కులగణన చేయకపోవడం చాలా దురదృష్టకరం అని అన్నారు. బీసీ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ భారత్ జోడోయాత్ర అనంతరం కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ బీసీలపైన ఒక నిర్ణయం తీసుకొని అధికారంలోకి రాగానే కులగణన చేసి బిసి రిజర్వేషన్లు ప్రకటిస్తామని హామీ ఇవ్వడం హర్షణీయమని, సోనియాగాంధీ, మల్లికార్జున ఖర్గే, సీఎం రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

మృతి చెందిన కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-నెల్లికుదురు



మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోగుల అశోక్ తల్లి గోగుల వీరమ్మ ఇటీవల మృతి చెందగా ఆమె కుటుంబాన్ని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆమె మృతి బాధాకరమన్నారు. ఆమె అందరితో మంచిగా కలిసిమెలిసి ఉండి కష్టసుఖాల్లో పాలు పంచుకొని కొన్ని కుటుంబాలను అప్పట్లో ఆదుకుందని అన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి మృతి చెందడం బాధాకరమైన తెలిపారు. మృతి చెందిన కుటుంబాన్ని ఆదుకునేందుకు తన వంతు కృషి చేస్తానని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. మృతి చెందిన కుటుంబాలకు ప్రతీ ఒక్కరు అండగా నిలవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, కాసం లక్ష్మారెడ్డి, నలమాస తోతాద్రి, మది రాజేష్, పులి వెంకన్న, కొంపల్లి శ్రీశైలం, వెన్నం క్రాంతి రెడ్డి, నల్లమాస బిక్షపతి, బొల్లెపల్లి సతీష్, జాటోత్ వీరన్న, సుందర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన గోవర్ధన్

నవతెలంగాణ-బయ్యారం



బీసీ కులగణనకి సహకరించిన కాంగ్రెస్‌లో బీసీ జనసభ జిల్లా అధ్యక్షులు చల్లా గోవర్ధన్ చేరారు. ఆదివారం మండల కాంగ్రెస్ కార్యాలయంలో మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో బీసీ జనసభ జిల్లా అధ్యక్షులు చల్ల గోవర్ధన్, కాంగ్రెస్ బీసీల కుల గణన చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాల నుండి చేపట్టనటువంటి కులగణనను కాంగ్రెస్ చెప్పిన మాటకు కట్టుబడి కులగణన చేసిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ బీసీల అభివృద్ధికి పాటుపడాలని, కాంగ్రెస్‌కి కృతజ్ఞతగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు కంబాల ముసలయ్య యాదవ్, బయ్యారం మాజీ ఎంపీపీ, మాజీ టీపీసీసీ రాష్ట్ర నాయకులు గుగులోత్ కిషన్ నాయక్, పట్టణాధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు గౌరిశెట్టి వెంకన్న సమక్షంలో చల్ల గోవర్ధన్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు.

సంత్ సేవాలాల్ ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా సుమన్ నాయక్


నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



సేవాలాల్ జయంతి వేడుకల ఉత్సవ కమిటీ నియోజక వర్గ అధ్యక్షుడిగా మండలంలోని జిట్టేగూడెం తండా గ్రామానికి చెందిన నునావత్ సుమన్ నాయక్ ఎన్నికైనట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ గిరిజనులకు బంగారు బాట చూపిన మహనీయుడు సేవాలాల్ అని కొనియాడారు. ఆయన చూపిన మార్గాన్ని, బోధించిన ప్రవచనాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు.

అదనపు వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టాలి

నవతెలంగాణ-గార్ల



మండలంలోని కోట్యానాయక్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని ముత్తి తండాలో గిరిజనులు మంచినీటి ఇబ్బందులు పడుతున్నారని అధికారులు స్పందించి అదనపు వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టి త్రాగునీటిని అందించాలని తెలంగాణ గిరిజన సంఘం మండల కార్యదర్శి భూక్య హరినాయక్ ఆదివారం ఒక ప్రకటనలో అధికారులను కోరారు. మారుమూల తండా అయిన ముత్తితండాలో 120కి పైగా గిరిజన కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని గత నాలుగు సంవత్సరాల క్రితం మిషన్ భగీరథ పథకంలో భాగంగా చెరువు సమీపంలో నిర్మించిన వాటర్ ట్యాంక్ కేవలం 20 వేల లీటర్ల నీటి సామర్థ్యం కలిగి ఉందని ప్రస్తుతం ఆ ట్యాంక్ నుండి అందిస్తున్న త్రాగునీరు సరిపోక గిరిజన కుటుంబాలు, మూగ జీవాలు ఇబ్బందులు పడుతున్నాయన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి తండాలో అదనపు వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టి గిరిజన కుటుంబాలకు సరిపడా త్రాగునీటిని అందించాలని కోరారు.